# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

బుధవారం 01, జులై 2026 | 16 పేజీలు





## జూలై 1 - జాతీయ వైద్యుల దినోత్సవం ప్రత్యేకం

16వ పేజీలో...

# కంటైనర్‌లో ‘సీక్రెట్ చాంబర్’

ఈగల్ ఫోర్స్ దెబ్బకు మాఫియా గుట్టు బట్టబయలు!

రూ.2.62 కోట్ల గంజాయి స్వాధీనం...

అంతర్రాష్ట్ర స్మగ్లింగ్‌కు భారీ దెబ్బ

ఒడిశా అడవుల నుంచి ఉత్తరప్రదేశ్ వరకు పక్కా స్కెచ్ ఛేదన

16వ పేజీలో...

















# రైతు భరోసా కార్యక్రమం ను వీక్షించి

**కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, రైతులు**

**కామేపల్లి, జూన్ 30 ప్రభాతవార్త:**

కామేపల్లి రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరె న్స్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి



రాంబాబు, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు, జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షి ంచారు. హైదరాబాద్ శిల్పకళ వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతుభరోసా నిధుల విడుదల కార్యక్రమంను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షి ంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫతే మహ్మద్, మార్కెట్ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, మాజీ సర్పంచ్ లు, మాజీ వార్డ్ సభ్యులు, రైతులు, ఏవో బి. తారాదేవి, ఏఈవో లు పాల్గొన్నారు.

# గణన ఫారం పూర్తి చేసి బి ఎల్ వో కి అందజేసిన ముచ్చర్ల సర్పంచ్ లూసీ

**కామేపల్లి, జూన్ 30 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ మంగళవారం భారత ఎన్నికల సంఘం జారీ చేసిన గణన ఫారం పూర్తి చేసి బిఎల్ఓ కు అందజేశారు. పంచాయతీ ఆఫీసులో తనకు ఇచ్చిన ఫారం లో పూర్తి వివరాలు ఆధారాలతో వ్రాసి అందజేశారు. అనంతరం ఆమె ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. అనురాధ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# గీతా కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**కేసముద్రం, జూన్ 30, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు. విలేజ్ కేసముద్రంకు చెందిన ఉట్కూరు శ్రీనివాస్ గౌడ్ ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలతో హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందగా సమ్మయ్య గౌడ్ ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనతోపాటు మాజీ జెడ్పిటీసి రావుల శ్రీనాథ్ రెడ్డి, కౌన్సిలర్లు వినయ్, వీరస్వామిలు కూడా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ గీతా కార్మికుల కుటుంబాలకు గోపా డివిజన్ సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తాటి చెట్టు ప్రమాదంలో మృతి చెందిన ఉట్కూరి శ్రీనివాస్ గౌడ్, వేముల మల్లేశం గౌడ్ కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలని, ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సార రాజుకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి పూర్తిస్థాయిలో వైద్య ఖర్చులను భరించాలని సమ్మయ్య గౌడ్ డిమాండ్ చేశారు.

# మానవత్వం మంట కలిసిందా...?

**కొణిజర్ల మండలంలో విషాదం..**

**ప్రాణాల మీదకు తెచ్చిన గెట్టు పంచాయతీ వివాదం..**

**అడ్డం వచ్చినందుకు ట్రాక్టర్ తో తొక్కించిన దైన్యం..**

**ప్రాణాపాయస్థితిలో బాధితుడు...**

**స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరామర్శ..**

**కొణిజర్ల జూన్ 30ప్రభాత వార్త :**

నేటి సమాజంలో కొందరి ఆలోచనా చేష్టల ధోరణి, వారు చేస్తున్న అకృత్యాలు చూడబోతే.. లోకం తీరు మారుతుందా..మానవత్వం మంట కలిసిందా అని అనగా తప్పదనిపిస్తుంది.. అలాంటి ఘటనకు ఏమాత్రం పొలుపోని దుర్గరా ఘటనకు పాల్పడిన ఓ మానవత్వం మంటగలిసిన ప్రబుద్ధుడు చేసిన దాష్టీకానికి సదరు వ్యక్తి కాలు, నడుము, బొక్కలు దెబ్బతిని ,హాస్పిటల్ పాలైన ఘటన కొనిజర్ల మండలం, తుమ్మలపల్లి గ్రామంలో మంగళవారం నాడు వెలుగులోకి వచ్చింది . పోలీసు వారు తెలిపిన వివరాలు ప్రకారం.. తుమ్మల పల్లి గ్రామానికి చెందిన బండి సైదులు, తండ్రి వెంకన్న, (22)స్థానిక గ్రామ శివారులో ఒక యకరం వ్యవసాయ భూమి కలదు, అట్టి భూమిలో జీలుగులు చల్లుకున్నారు, అట్టి పొలంలోకి తేదీ 28.06.2026 న ఉదయం 9 గంటల సమయం లో అదే గ్రామానికి చెందిన ఇజ్జగాని సత్యనారాయణ భావ అయిన తనికెళ్ళ గ్రామానికి చెందిన గుండ్ల ధనమూర్తి తండ్రి నాగేశ్వర రావు ,అనునతనికి వారి అత్తగారు ఇచ్చిన పొలానికి దారిలేదని పిర్యాది గెట్టు రాయి పీకగా అప్పుడు గొడవ జరగ్గా, మళ్ళీ అదే రోజు ఇజ్జ గాని సత్యనారాయణ తుమ్మలపల్లి గ్రామానికి చెందిన దండు సైదులు అనునతని ట్రాక్టర్ తీసుకొని ఉద్దేశపూర్వకంగా ఫిర్యాది జీలుగులు చల్లిన పొలంలో నుండి పోనిచ్చి ఇజ్జగాని రామారావు పొలం దున్ని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో సాయంత్రం 4 గంటల సమయంలో పిర్యాది తండ్రి దండు వెంకన్న అడ్డుకొని నా భూమి నుంచి



ఎందుకు వస్తున్నారు నా పంట నాశనం అవుతుందని అనగా, సదరు ఇజ్జగాని సత్యనారాయణ తండ్రి వీరభద్రం అను అతను నువ్వేందిరా మమ్ములను అడిగేది మేము నీ పొలం లోనుండే వెళ్తాము నీ పొలం నాశనం అయితే మాకేంటి నువ్వేం చేసుకుంటావో చేసుకో అని ఇద్దరు కలిసి మా నాన్నని బూతులు తిట్టి ఇజ్జగాని సత్యనారాయణ సైదులుతో నువ్వు దిగు వీడ్ని ట్రాక్టర్ తో తొక్కిచ్చి చంపుతా అని పైన ఉన్న దండు సైదులు ని కిందకి దించి ట్రాక్టర్ ఎక్కి నీ పొలమే కాదు ఈ ట్రాక్టర్ తో నిన్ను కూడా తొక్కించి చంపుతా అని ట్రాక్టర్ తో పిర్యాది తండ్రి వెంకన్న ని గుద్దగా అతను కింద పడిపోయిన తరువాత ట్రాక్టర్ టైర్లు అతని మీదకి ఎక్కించగా కుడి కాలు పాదం నుండి నడుము భాగం వరకు, బొక్కలకు బలమైన రక్తగా యాలు కాగ ఖమ్మంలో ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు ఇట్టి విషయమై పిర్యాది ఇజ్జగాని రామారావు ప్రోద్బలంతో జరిగినదని ఇజ్జగాని సత్యనారాయణ గుండ్ల ధనమూర్తి దండు సైదులు ల పై పిర్యాదు స్థానిక ఎస్సై సూరజ్ ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఘటన తెలుగులోకి రావడంతో రాను రాను మానవ సమాజ ఆలోచన పద్దతుల ధోరణి మారుతుందా మానవత్వం మంట కలిసి.. పెడదారి పట్టి ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడటం ఏంటని స్థానిక గ్రామస్తులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయం స్థానిక వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ హాస్పటల్కి వెళ్లి బాధితుడిని పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చారు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆదర్శప్రాయుడు చిక్క వెంకటేశ్వరరావు మృతి

**నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి**

**కామేపల్లి, జూన్ 30 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన వాలంటీర్, ఆదర్శప్రాయుడు చిక్క వెంకటేశ్వరరావు (65) మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటేశ్వరరావు 198687 సంవత్సరం నుండి స్థానిక ప్రాథమిక పాఠశాలలోవాలంటీర్ గా పనిచేశారు. అనేక మంది విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో విద్యను నేర్పించారు. అతని వద్ద చదువు నేర్చుకున్న వారు చాలా మంది ఉన్నతమైన స్థానాలలో జీవిస్తున్నారు. కానీ అతను మాత్రం



చనిపోయే వరకు పేదరికం గడిపి ఎవరి వద్ద చేయి చేపకుండా జీవించారు. వారి జీవితం చాలా మందికి ఆదర్శప్రాయంగా ఉందని గ్రామస్తులు ఈ సందర్భంగా గుర్తు చేసు కున్నారు. అనారోగ్య కారణాలతో మృతి చెందిన వెంకటేశ్వ రరావు పార్థివ దేహాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి మంగళవారం సందర్శించి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ భూమిక, ఉప సర్పంచ్ మల్లెల వసంతరా వు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు వడియాల కృష్ణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగండ్ల వెంకటేశ్వ రరావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్, అనుమంచినేని శ్రీనివాసరావు, నాయకులు గుగులోత్ వీరన్న, గింజల లిం గారెడ్డి, బొల్లు నరసింహారావు, చెరుకుమల్ల వెంకయ్య, గంట సత్తిరెడ్డి, నూకల రమేష్, గద్దల రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని సంతాపాన్ని తెలిపారు. మృతి చెందిన వెంకటేశ్వరరావుకి చేదోడు వాదోడుగా ఉండే మిత్రుడు ఎస్.కె ఖాజా దుబాయ్ నుండి వాట్సాప్ కాల్ ద్వారా సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కోటగిరి రాధకు వెంగన్నపేటలో సన్మానం..

**తల్లాడ జూన్ 30: ప్రభాతవార్త**

30 సంవత్సరాల పాటు ఉపాధ్యాయునిగా పనిచేస్తూ సోమవారం పదవీ విరమణ పొందిన కోటగిరి రాధ విద్యాభివృద్ధి కోసం చేసిన సేవలు స్లాఘనీయమని పలువురు కొనియాడారు పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు ఆళ్ల నర్సింహారావు అధ్యక్షతన జరిగిన పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమాలు కోటగిరి రాధా చేసిన సేవలను ఎంఈఓ ఎన్ దామోదర్ ప్రసాద్ కొనియాడారు రాధా ఎక్కడ పనిచేసిన అక్కడ విద్య విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని 30 ఏళ్ల పాటు ఆమె చేసిన సేవలు చిరస్మరణంగా ఉంటాయని అంకితభావం నీతి నిబద్ధత క్రమశిక్షణతో పనిచేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో తాతా భాస్కరరావు యూట్యూబ్ జిల్లా అధ్యక్షుడు రంజాన్ ఉంగరాల వెంకటేశ్వర్లు దగ్గుల కమలాకర్ రెడ్డి రాయల్ నరసింహారావు కోటగిరి రాధ కుటుంబ సభ్యులు ప్రిన్సిపాల్ తాళ్లూరు రామారావు జి సరోజినీ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు



# పిస్టల్ షూటింగ్ లో నవీన్ గౌడ్ ప్రతిభ

**గూడూరు, జూన్ 30, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (ఎస్ఏటీఎస్) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర షూటింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో గూడూరుకు చెందిన గొడిశాల నవీన్ గౌడ్ తన ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గూడూరుకు చెందిన గొడిశాల సారయ్య గౌడ్ చిన్న కుమారుడు నవీన్ గౌడ్ వృత్తిరీత్యా ఆర్మీలో విధులు నిర్వహిస్తున్నాడు. తెలంగాణ రైఫిల్స్ అసోసియేషన్ లో సభ్యుడుగా ఉన్న నవీన్ గౌడ్ రెండు రోజుల క్రితం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించిన 12వ రాష్ట్ర షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొని 10 మీటర్ల పిస్టల్ విభాగంలో టాపర్ గా నిలిచి సౌత్ జోన్ కు, ఆల్ ఇండియా ఓపెన్ షూటింగ్ ఛాంపియన్షిప్ కు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా నవీన్ గౌడ్ మాట్లాడుతూ షూటింగ్ విభాగంలో ప్రతి సంవత్సరం జరిగే పోటీల్లో పాల్గొంటున్నానని, ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం తరపున షూటర్ గా జాతీయస్థాయి షూటింగ్ పోటీలలో పాల్గొనే అవకాశం లభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు తనకు సహకరించిన, ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ సేవలకు సన్మానసత్కారం..

*.కొణిజర్ల జూన్ 30ప్రభాత వార్త :*

మండల పరిధిలో గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలలో ల్యాబ్ అసిస్టెంట్ గా పనిచేసి పదవి విరమణ పొందుతున్న ధరావత్ సుఖో కి మంగళవారం నాడు పదవి విరమణ సన్మాన సత్కార



వేడుక ను కళాశాల ప్రిన్సిపాల్ కె.రజనీ అధ్యక్షతన జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఎస్ఓఈ ప్రిన్సిపాల్ బాలస్వామి ముఖ్య అతిథిగా హాజరై సన్మాన గ్రహీత అందించిన ఉత్తమ సేవలను కొనియాడి అభిందించారు. ఈ సందర్భంగా మన గ్రహీత మాట్లాడుతూ సర్వీస్ అంతటిలో ఉత్తమ సేవలు అందించి సంతృప్తిగా పదవి విరమణ పొందడం చాలా సంతోషంగా ఉందని,అందుకు సహకరించిన అధ్యాపక బృందానికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, సహ అధ్యాపకులు, విద్యార్థులు సన్మాన గ్రహీత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూరు శాతం రాయితీపై రైతులకు పత్తి విత్తనాలు పంపిణీ

**జీవ ఎరువులు, సూక్ష్మ పోషకాలపై భారీ సబ్సిడీ**

**ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు**

*కామేపల్లి, జూన్ 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, లాల్యా తండా గ్రామాల రైతులకు నూరు శాతం రాయితీపై పత్తి విత్తనాలను స్థానిక రైతు వేదికలో మంగళవారం ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర




వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి పంపిణీ చేశారు.మిషన్ ఆన్ కాటన్ ప్రొడక్టివిటీ పథకం కింద విత్తనాలను వారు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి ఆత్మా కమిటీ డైరెక్టర్ అజ్మీరా చిన్ని, వ్యవసాయ విస్తరణ అధికారులు బి.జగదీశ్వర్,కె.శ్రీకాంత్, లాల్యా తండా ఉప సర్పంచ్ హథీ రామ్, రైతులు అజ్మీరా రామదాసు, గుగులోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.తొలుత రైతులకు ఏ డి ఏ కొంగర వెంకటేశ్వరరావు అధిక సాంద్రత నాటే విధానం, మొక్కల దూరం,మొక్కల విత్తనాలు, వృద్ధి నియంత్రకాలు,దగ్గర సాంద్రత విధానం,నీటి వసతి ఉన్న ప్రాంతాలు సమగ్ర పంట యాజమాన్యం,సమగ్ర కీటక నియంత్రణ,సమగ్ర తెగుళ్ల నియంత్రణ,అంతర పంటలు,సమగ్ర ఎరువుల నిర్వహణ,సిఫార్సు చేసిన విత్తన రకాలుకంపెనీ పేరు,విత్తన రకం పై రైతులకు అవగాహన కల్పించారు.జీవ ఎరువులు, సూక్ష్మ పోషకాలు,వేప నూనెపై భారీ సబ్సిడీ లభిస్తుందని వివరించారు.




## చెక్కు బౌన్స్ కేసులో మహిళకు ఆరు నెలల జైలు శిక్ష, జరిమానా

*భద్రాచలంక్రైమ్, ప్రభాతవార్త :*

చెక్కు బౌన్స్ కేసులో నిందితురాలికి ఆరు నెలల జైలు శిక్ష మరియు రూ. 50వేలు పరిహారం విధిస్తూ భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి వి. శివ నాయక్ మంగళవారం తీర్పు చెప్పారు. పరిహారం చెల్లించని పక్షంలో అదనంగా మరో నెల రోజుల పాటు జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.కేసు వివరాల్లోకి వెళ్తే.. దుమ్ముగూడెం మండలం చెరుపల్లి గ్రామానికి చెందిన పాకలపాటి వెంకట సత్యనారాయణ రాజు వద్ద తూర్పుగోదావరి జిల్లా కాట్రేనికోన గ్రామానికి చెందిన శ్రీమతి ఎల్లమిల్లి విజయలక్ష్మి (అలియాస్ పిల్లి విజయలక్ష్మి) 24 డిసెంబర్ 2017న రూ. 8 లక్షల నగదును అప్పుగా తీసుకున్నారు. అనంతరం ఆ డబ్బును తిరిగి చెల్లించాల్సిందిగా సత్యనారాయణ రాజు పలుమార్లు కోరారు.దీనితో విజయలక్ష్మి తనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (కాట్రేనికోన శాఖ)లో ఉన్న ఖాతాకు సంబంధించిన రూ. 8 లక్షల చెక్కును (తేదీ: 10/03/2020) సత్యనారాయణ రాజుకు ఇచ్చారు. ఖాతాలో డబ్బులు ఉన్నాయని, బ్యాంకులో విత్‌డ్రా చేసుకోవచ్చని నమ్మబలికారు. సత్యనా రాయణ రాజు ఆ చెక్కును తన బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేయగా, నింది తురాలి ఖాతాలో తగినంత సొమ్ము లేకపోవడంతో చెక్కు రిటర్న్ అయింది. దీనిపై బాధితుడు తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసు పంపినప్పటికీ, నిందితురాలు ఆ నోటీసును తీసుకోవడానికి నిరాకరించారు.దీనితో బాధితుడు తన న్యాయవాది కొడాలి శ్రీనివాస్ ద్వారా భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో (సి .సి . నెం: 83/2021) కేసు దాఖలు చేశారు.కోర్టు విచారణలో భాగంగా ఉభయ పక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి, సాక్ష్యాధారాలను పరిశీలించారు. నిందితురాలు విజయలక్ష్మిపై నేరం రుజువు కావడంతో ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష, రూ. 50 వేల జరి మానా విధిస్తూ తుది తీర్పు వెల్లడించారు. ఈ కేసులో ఫిర్యాదుదారుడి తర పున న్యాయవాదులు కొడాలి శ్రీనివాస్, కొత్తపల్లి రాంబాబులు వాదించారు.

## బోల్తా పడ్డ చేపల వ్యాన్..

*పెనుబల్లి, జూన్ 30, ప్రభాతవార్త*

చేపల లోడుతో వెళుతున్న వ్యాన్ బోల్తాపడటంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన పెనుబల్లి మండ లంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా వున్నాయి... పెనుబల్లి మండల పరిధి లోని



టేకులపల్లి శివారులోని జాతీయ రహదారిపై మంగళవారం విశాఖపట్నం నుండి పూణేకి వచ్చి ఎదురుగా వెళుతున్న ట్రాక్టర్ ని ఢీకొట్టడంతో అదుపుతప్పి బోల్తాపడడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాను డ్రైవర్ కి, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో సత్తుపల్లి కి చెందిన అశోక్ లేలాండ్ వ్యాను ముందు భాగం ధ్వంసం కాగా సత్తుపల్లి కి చెందిన వ్యాను యజమాని డ్రైవర్ బోడపాటి సుధీర్, మరో యువకుడు కనకాల అశోక్ ప్రాణాలతో బయటపడ్డారు. వియ్యం బంజర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## డమ్మీ అభ్యర్థితో పదో తరగతి పరీక్ష....

**ఇద్దరు నిందితులకు మూడేళ్ల జైలు శిక్ష**

*కొత్తగూడెం లీగల్, జూన్ 30 ప్రభాతవార్త:*

పదో తరగతి పబ్లిక్ పరీక్షలో అసలు అభ్యర్థికి బదులుగా డమ్మీ అభ్యర్థితో పరీక్ష రాయించిన కేసులో ఇద్దరు నిందితులకు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి మంగళవారం తీర్పు వెలువరించారు. కోర్టు తీర్పు ప్రకారం, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీసెస్ అండ్ అన్‌ఫెయిర్ మీన్స్) చట్టం-1997లోని సెక్షన్-8 కింద ఇద్దరు నిందితులకు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించింది. అలాగే ఐపీసీ సెక్షన్-419 కింద మరో ఏడాది జైలు శిక్షను కూడా విధించింది. రెండు శిక్షలను ఏకకాలంలో అనుభవించాలని కోర్టు ఆదేశించింది.కేసు వివరాలు...2019 నవంబర్ 4న నిర్వహించిన పదో తరగతి సోషల్ స్టడీస్ పబ్లిక్ పరీక్ష సందర్భంగా కొత్తగూడెంలోని లిటిల్ బర్డ్స్ పాఠశాల పరీక్షా కేంద్రంలో స్క్వాడ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అసలు అభ్యర్థి తెల్లం అనిల్ స్థానంలో పూనెం సందీప్ పరీక్ష రాస్తున్నట్లు గుర్తించారు. హాల్‌టికెట్‌ను పరిశీలించి అక్రమం జరిగినట్లు నిర్ధారించిన అధికారులు, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కుసుమ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు అప్పటి కొత్తగూడెం టౌన్ ఎస్సై పీ. రామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం సేకరించిన ఆధారాలతో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాలు, పత్రాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితులపై అభియోగాలు రుజువైనట్లు నిర్ధారించి శిక్ష విధించింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నార్సింగ్ అనిల్ కుమార్ వాదనలు వినిపించగా, కోర్టు నోడల్ అధికారి ఎస్సై డి. రాఘవయ్య (కోర్టు డ్యూటీ ఆఫీసర్), డి. కామేశ్వరరావు సమన్వయం అందించారు.




## ట్రాన్స్ ఫార్మర్ లో రాగి తీగలు చోరీ

*నేలకొండపల్లి, జూన్ 30 ప్రభాతవార్త*

:పైనంపల్లి గ్రామానికి చెందిన రైతుల పొలాలలో మంగళవారం గుర్తు తెలియని దుండగలు రెండు ట్రాన్స్ ఫార్మర్ లను పగలగొట్టి అందులో ఉన్న



రాగి తీగలను చోరి చేశారు. ఈ విషయమై బాధిత రైతులు నేలకొండపల్లి పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అలాగే, విద్యుత్తు అధికారులకు ఫిర్యాదు చేశారు. రైతుల ఫిర్యాదు మేరకు చోరీ జరిగిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లను క్షేత్ర స్థాయిలో నేలకొండపల్లి విద్యుత్ సంస్థ ఏఈ జీ.రవి పరిశీలించారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు అప్రమతంగా ఉండాలని ఆయన సూచించారు. అనుమానితులు ఉంటే తమ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది హనుమంతరావు, వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు.

## నర్సరీ యజమానులు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలి

**నకిలీ విత్తనాలతో నారు పోస్తే చర్యలు తప్పవు**

**ప్రభుత్వ ఆమోదం పొందిన కంపెనీల నుండే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలి**

**జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఎంవి మధుసూదన్**

*కామేపల్లి, జూన్ 30 ప్రభాతవార్త:*

నర్సరీ యజమానులు నర్సరీ నియమ నిబంధనలు పాటించి ప్రభుత్వ ఆమోదం పొందిన కంపెనీల ద్వారా మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి నర్సరీలలో పలు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి నర్సరీలు నడపాలని ఖమ్మం జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఎం.వి.మధుసూదన్ కోరారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన నర్సరీ యజమానుల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.నర్సరీ యజమానులకు నర్సరీ రిజిస్ట్రేషన్ క్రమబద్ధీకరణ 2017 చట్టం గురించి అవగా హన కల్పించారు.రైతుల అంగీకారం తెలిపిన రకాలను పేరుగాంచిన రకాలను వ్య వసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారును మాత్రమే పెంచాలని, రైతుకు సంబంధించిన విత్తనాలు వాటికి సంబంధించిన వివరాలు అన్ని కచ్చితంగా నమోదు చేయాలని,నర్సరీకి సంబం ధించి ఐదు రిజిస్టర్లు పూర్తి వివరాలతో నమోదు చేయాలని సూచించారు.నర్సరీ లైసెన్స్ నెంబర్ తో ముద్రించిన బిల్లు మాత్రమే రైతులకు ఇవ్వాలని,నర్సరీ లైసెన్స్ లేకుండా నర్సరీ నుండి మిరప కూరగాయలు అమ్మ వద్దు కొనవద్దని తెలిపారు.నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారిపై నకిలీ విత్తనాలతో నారు పోసిన వారిపై 50 వేల జరిమానా లేదా ఏడాది జైలు శిక్ష అవసరమైతే రెండు కూడా వి ధించిన నర్సరీ లైసెన్స్ శాశ్వతంగా రద్దుచేసి నర్సరీ మూసి వేయబడుతుందని నర్సరీ యజమానులను హెచ్చరించారు.ఈ సద స్సులో ఉద్యాన శాఖ అధికారి ఆకుల వేణు,ఉద్యానవన విస్తరణ అధికారి సత్యేంద్ర కుమార్,నర్సరీ యజమానులు పాల్గొన్నారు.



## శ్రీరామ నామస్మరణతో ప్రారంభమైన 16వ కోటితలంబ్రాల జప యజ్ఞం



**భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త:** ఒడ్లు వలుపు రామునే పిలుపుతో నిర్వహిస్తున్న 16వ కోటితలంబ్రాల జప యజ్ఞం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, శ్రీరామ నామస్మరణ, కోటి తలంబ్రాల సమర్పణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీ సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, యజ్ఞం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యజ్ఞానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను, కార్యక్రమ వివరాలను భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ సాయిబాబా గారికి నిర్వాహకులు మర్యాదపూర్వకంగా అందజేశారు. యజ్ఞ కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షి స్తూ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కృష్ణ చైతన్య , భక్తులు, స్థానిక ప్రముఖులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీరామ నామస్మరణలో పాల్గొని యజ్ఞాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.




## పునాది నుంచే విద్యావ్యవస్థ బలోపేతం కావాలి

- ఐటీడీఏ పీవో బి. రాహుల్
- మారుమూల గిరిజన పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ
- విద్యార్థుల్లో వెనుకబాటుతనంపై అసంతృప్తి



**చర్ల,ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబడుతున్న జీపీఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ప్రతి పిల్లవానికి అందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం చర్ల మండలంలోని మారుమూల దట్టమైన అటవీ ప్రాంతంలోని చత్తీస్గఢ్ రాష్ట్రంకు ఆనుకొని ఉన్న చెన్నాపురం, ఉయ్యాల మడుగు జీపీఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలతో కాసేపు ఉపాధ్యాయుని పాత్ర పోషించిన అనంతరం విద్యార్థి పాత్ర పోషించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లలకు బోధిస్తున్న తీరును మరియు తానే స్వయంగా పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడంతో పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మరియు చతుర్వేద ప్రక్రియలలో వెనుకబడి ఉన్నట్లు ఆయన గమనించి అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ప్రతి పిల్లవానికి తెలిసి ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ప్రతిరోజు సక్రమంగా జరగాలని అన్నారు. పిల్లల హాజరు శాతం తక్కువగా ఉండకుండా చూసి, పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రతిరోజు పిల్లలను తప్పనిసరిగా బడికి పంపించేలా వారి తల్లిదండ్రులకు సూచించాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలలకు రావాలని,ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకొని రావాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వాహణ తప్పనిసరిగా పిల్లలు అర్థం చేసుకొని రాసేలా ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తేజపరచాలని అన్నారు. చెన్నాపురం పాఠశాలలో 55 మంది పిల్లలు విద్యనభ్యసిస్తున్నారని మరొక ఉపాధ్యాయుని నియమించాలని కోరగా త్వరలోనే ఇంకొక ఉపాధ్యాయుడిని నియమిస్తానని పిఓ తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీవో బి రాహుల్ ఆదేశాల మేరకు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని శ్రీమతి చందన తిమ్మిరి గూడెం జిపిఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

- టీజీఎస్ఎండిసి పీఓ, ఇసుక క్వారీ నిర్వాహకులతో డీఎస్పీ సమావేశం



భద్రాచలం, ప్రభాతవార్త : వర్షాకాలం నేపథ్యంలో ఇసుక లారీల రాకపోకల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రోడ్డు భద్రతను కాపాడేందుకు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులతో, ఇసుక క్వారీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ఇసుక లారీలను ప్రధాన రహదారులపై ఎట్టి పరిస్థితుల్లోనూ పార్కింగ్ చేయరాదని స్పష్టం చేశారు. క్వారీల వద్ద లేదా ముందుగా గుర్తించిన అనువైన ప్రదేశాల్లోనే పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో రోడ్లపై బురద, ఇసుక పేరుకుపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని, లారీల నుంచి ఇసుక రోడ్డుపై చిందరపడకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. భారీ వాహనాల రాకపోకలను క్రమబద్ధంగా నిర్వహిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. పోలీసు శాఖ సూచనలు, ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఇసుక క్వారీ నిర్వాహకుడు, లారీ యజమాని తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు, ఇసుక క్వారీ నిర్వాహకులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ గా గంజాయి పట్టివేత

- ఈగల్ ఫోర్స్ మెరుపు దాడులు



బూర్గంపహాడ్ , ప్రభాతవార్త: రాష్ట్రంలో మాదక ద్రవ్యాల రవాణాపై ఈగల్ ఫోర్స్ పోలీసులు చేపట్టిన వరుస మెరుపు దాడుల్లో భారీ స్థాయిలో గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అత్యంతవేగంగా వ్యూహాత్మకంగా నిర్వహించిన ఈ ఆపరేషన్ల అంతరాష్ట్ర గంజాయి రాకెట్కి కీలక దెబ్బగా నిలిచాయి. తాజా ఘటనలో బూర్గంపహాడ్ మండలం సారపాక సమీపం లో కంటైనర్లో అక్రమంగా తరలిస్తున్న 525 కిలోల గంజాయిని మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడి ఈగల్ ఫోర్స్, స్థానిక పోలీసుల సంయుక్త ఆపరేషన్లో జరిగింది. ఈ గంజాయి విలువ సుమారు కోట్ల రూపాయలుగా అంచనా వేయబడింది. అంతకు ముందు నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్లలో కూడా ఈగల్ఫోర్స్ కీలక విజయాలు సాధించింది. ఒడిశా నుంచి తెలంగాణ మీదుగా రహస్యంగా తరలిస్తున్న సుమారు రూ.2.5 కోట్ల విలువైన 500 కిలోల గంజాయిని పోలీసు సరిహద్దు ప్రాంతాల నుంచి 80కిలోల మీటర్ల మేర ఛేజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. ఈఘటనలో ముఠా కదలికలను గమనించి సమయోచితంగా చర్యలు తీసుకోవడం ద్వారా పెద్ద నెట్వర్క్ను భగ్నం చేశారు. ఈగల్ ఫోర్స్ అధికారులు అత్యంత వేగంగా స్పందిస్తూ, ఆధునిక సాంకేతిక, గూఢచారి సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. వరుస విజయాలతో మాదకద్రవ్యాల రవాణా ముఠాలకు పెద్ద ఎదురు దెబ్బ తగిలినట్లయింది. పట్టుబడిన కేసులపై మరింత లోతైన దర్యాప్తు కొనసాగుతోందని, అంతరాష్ట్ర నెట్వర్క్ ను పూర్తిగా ఛేదించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

## ఉద్యోగ విరమణ చేస్తున్న రెవెన్యూ ఉద్యోగికి సన్మానం



దుమ్ముగూడెం ప్రభాతవార్త: దుమ్ముగూడెం మండల రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న కంగాల భారతిని రెవెన్యూ కార్యాల సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు దుమ్ముగూడెం మండల రెవెన్యూ కార్యాలయంలో భారతిని శాలువతో సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ ప్రజలకు మంచి సేవలందించిన భారతిని కొనియాడారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ భరణిబాబు గిరిదావర్లు కల్యారి వెంకటేశ్వర్లు నరసింహారావు పలువురు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఉద్యోగ విరమణ చేస్తున్న భారతి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



దుమ్ముగూడెం ప్రభాతవార్త: నత్తనడకన నడుస్తున్న నిమ్మలగూడెం సింగారం ఎన్ లక్ష్మీపురం మధ్యలో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ నాయకుడు దాసరి సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గ్రామాలైన సింగవరం నిమ్మలగూడెం మధ్యలోఉన్న వాగుపై సుమారు నాలుగు కోట్ల రూపాయల నిధులతో బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రభుత్వం చేపట్టింది అట్టి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించుటకు వెళ్లి ప్రజాపంథ నాయకుడు మాట్లాడుతూ వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్మాణానికి కార్మికుల సంఖ్య పెంచి త్వరితగతన పూర్తి చేయాలని ఈ ప్రాంత వాసులకు రహదారి సౌకర్యాన్ని మెరుగుపరచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత కొన్ని రోజులుగా నిర్మాణ పనులు ఆగిపోయాయని సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎస్ఐఆర్ సర్వేను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్

దుమ్ముగూడెం ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ సర్వేను డిప్యూటీ కలెక్టర్ మురళి మంగళవారం పరిశీలించారు మండల పరిధిలోని పెద్ద నల్లబెల్లి చిన్న బండి రేవు గ్రామాల్లో 98 ,100 పోలింగ్ స్టేషన్లో జరుగుతున్న సర్వేను ఆయన మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా బిఎల్ఓ లకు తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో గిర్దావర్ నరసింహారావు బి ఎల్ ఓ లు పలువురు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



# పేదల ఇండ్ల సమస్యపై నేడు చలో కలెక్టరేట్

## - ఇండ్లు లేని పట్టణ పేదలు దండుగా కదలిరావాలి

కొత్తగూడెం టౌన్, జూన్ 30 ప్రభాతవార్త:

ఇండ్లు లేని నిరుపేదలు అందరికీ తక్షణమే ఇండ్ల స్థలాలు కేటాయించాలని, పేదల ఇండ్ల సమస్యల పరిష్కారం కోసం జులై 1న నిర్వహించే కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో సిపిఐ కొత్తగూడెం పట్టణ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని నిరుపేదలు నిర్మించుకున్న ఇండ్లకు వెంటనే ఇంటి నెంబర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పేదల ఇండ్ల అక్రమ కూల్చివేతలను పాలకులు, అధికారులు తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ ప్రధాన డిమాండ్ల సాధనకై సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ, మాస్ లైన్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా ఉంటుందని వెల్లడించారు. ఈ పోరాటంలో ఇండ్లు లేని




పట్టణ పేదలందరూ దండుగా కదలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని, నిరుపేదల హక్కుల సాధన కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు, కార్పొరేటర్లు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, గోపి కృష్ణ, ఎండి యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, గడ్డం ప్రభాకర్, ధర్మరాజు బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల న్యాయమైన వేతన హక్కులను కాలరాయొద్దు

## - 12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి...

## - వేతన ఒప్పందంలో జాప్యం ఇక చెల్లదు

## - నేటి సంయుక్త ధర్నాతో కేంద్రానికి గట్టి హెచ్చరిక...

కొత్తగూడెం, జూన్ 30 ప్రభాతవార్త:

సింగరేణిలో 11వ వేతన ఒప్పందం ఈ నెలతో ముగుస్తున్న నేపథ్యంలో, జూలై 1 నుండి అమలు చేయాల్సిన నూతన వేతన కమిటీని 40 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్‌తో 12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేసి వేతన ఒప్పంద ప్రక్రియను ప్రారంభించాలని కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. మంగళవారం శేషగిరిభవన్‌లో జరిగిన కార్మిక సంఘాల జేఏసీ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ... కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, 12వ వేతన ఒప్పంద చర్చలను ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రేపు దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు నిర్వహించనున్న భారీ సంయుక్త ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అదే రోజు అన్ని గనులు, విభాగాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసే ప్రతి ప్రయత్నాన్ని ఐక్య ఉద్యమాలతో తిప్పికొడతామని హెచ్చరించారు. కోట్లాది రూపాయల లాభాలను ఆర్జిస్తున్న బొగ్గు పరిశ్రమలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు న్యాయమైన వేతన ఒప్పందాన్ని అమలు చేయకుండా కాలయాపన చేయడం తీవ్ర అన్యాయమని మండిపడ్డారు, అదేవిధంగా నాలుగు లేబర్ కోడ్‌లను పూర్తిగా రద్దు చేసి, 12వ వేతన ఒప్పంద ప్రక్రియ ప్రారంభించే వరకు తమ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడకపోతే దేశవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఆందోళనలకు చేపడుతామని హెచ్చరించారు, కార్మికుల ఐక్యశక్తి ముందు కార్మిక వ్యతిరేక విధానాలు నిలవవని తెలిపారు, ఈ సమావేశంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శులు, మల్లికార్జున్ రావు, రమణమూర్తి, క్రిస్టోఫర్, కత్తర్ల రాములు, గట్టయ్య, హుమాయూన్, మాతంగి లింగయ్య, బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, ఐఎన్టీయుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, వైస్ ప్రెసిడెంట్ పీతంబరం, ఆల్బర్ట్, మధుసూదన్, ఏ.శ్రీనివాస్, సిఐటియు నుండి మంద నర్సింహారావు, విజయగిరి శ్రీనివాస్, వై.వి రావు తదితరులు పాల్గొన్నారు.

# విభేదాలు లేవు అంటూనే... కొత్త చర్చకు తెర..!

## ఎమ్మెల్యే-చైర్‌పర్సన్ వ్యవహారం ఇల్లందులో రాజకీయ హాట్‌టాపిక్

## వార్తా కథనంపై స్పందనతో మరింత వేడెక్కిన చర్చ

**కొంతమంది ఎమ్మెల్యేకు చెబుతున్నారుఖీ వ్యాఖ్యలపై భిన్న విశ్లేషణలుసోషల్ మీడియా పోస్టులు, రాజకీయ పరిణామాలపై పార్టీ శ్రేణుల్లో చర్చాస్తవ పరిస్థితిపై ఇరు వర్గాల నుంచి స్పష్టత కోరుతున్న కార్యకర్తలురాజకీయ ప్రచారమా.. లేక అపోహలా..? అనే కోణంలో విశ్లేషవార్త ప్రచురణపై వచ్చిన విమర్శలపైనా కొనసాగుతున్న చర్చజల్లో వినిపిస్తున్న అంశాలను వార్తగా ఇవ్వడంపై మీడియా వర్గాల్లో భిన్నాభిప్రాయాలు మౌనం, స్పందన రెండూ రాజకీయ చర్చకు కారణమయ్యాయా..?ఇల్లందు రాజకీయాల్లో అంతర్గత సమీకరణలపై ఆసక్తివివాదం ముగిసిందా.. లేక ఇంకా కొనసాగుతోందా..?అధికారిక స్పష్టత కోసం ఎదురుచూస్తున్న రాజకీయ వర్గాలు**

ఇల్లందు, (ప్రభాతవార్త):

ఇల్లందు పట్టణ రాజకీయాల్లో ఎమ్మెల్యే-మున్సిపల్ చైర్‌పర్సన్ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఇటీవల వెలువడిన వార్తా కథనం, దానికి వచ్చిన స్పందనలు, అనంతరం సామాజిక మాధ్యమాల్లో సాగిన చర్చ రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. కథనంపై స్పందించిన చైర్‌పర్సన్




తమకు ఎమ్మెల్యేతో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. అయితే, "కొంతమంది కావాలనే ఎమ్మెల్యేకు కొన్ని విషయాలు చెబుతున్నారు", "సమయం వచ్చినప్పుడు చెప్పాల్సిన విషయాలను ఎమ్మెల్యేకు వివరిస్తాం" అనే వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కొత్త విశ్లేషణలకు దారితీశాయి. విభేదాలు లేవని చెబుతూనే అలాంటి వ్యాఖ్యలు రావడం వెనుక అర్థమేంటనే చర్చ సాగుతోంది. ఇటీవల ప్రారంభోత్సవాలు, రాజకీయ కార్యక్రమాలు, సోషల్ మీడియా పోస్టులు, వాటిపై వస్తున్న స్పందనలు ఇప్పటికే పట్టణంలో చర్చకు కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో వెలువడిన కథనం కూడా ప్రజల్లో వినిపిస్తున్న రాజకీయ ప్రచారాన్నే ప్రతిబింబించిందని కొందరు అభిప్రాయపడుతుండగా, మరికొందరు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కథనాన్ని విమర్శించిన వారిపైనా ఇప్పుడు చర్చ కొనసాగుతోంది. ప్రజల్లో బహిరంగంగా జరుగుతున్న రాజకీయ చర్చలను వార్త రూపంలో ప్రచురించడం మీడియా బాధ్యతలో భాగమేనని జర్నలిస్టు వర్గాల్లో కొందరు అభిప్రాయపడుతుండగా, అలాంటి కథనాలపై విమర్శలు రావడం సహజమేనని మరికొందరు పేర్కొంటున్నారు. మరోవైపు, వివాదంపై ఎమ్మెల్యే వర్గం నుంచి ఇప్పటివరకు సమగ్ర స్పందన లేకపోవడం కూడా రాజకీయ చర్చకు కారణమైంది. దీనిపై భిన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నప్పటికీ, అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేకపోవడంతో ప్రచారాలు, విశ్లేషణలు కొనసాగుతున్నాయి. మొత్తంగా, ఎమ్మెల్యే- చైర్‌పర్సన్ వ్యవహారంపై అధికారికంగా విభేదాల ను ఖండించినప్పటికీ, అనంతరం జరిగిన పరిణామాలు, వ్యాఖ్యలు, సామాజిక మాధ్యమాల స్పందనలు ఇల్లందు రాజకీయాల్లో ఈ అంశాన్ని ఇంకా చర్చనీయాంశంగానే ఉంచాయి.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# మూకమామిడి ప్రాజెక్టు కాలువలకు గండ్లు..

## - సాగునీరు అందక రైతుల ఆందోళన కాలువలను పరిశీలించిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

## - తక్షణమే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి

ములకలపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :



మండల పరిధిలోని మూకమామిడి ప్రాజెక్టు కాలువలు దెబ్బతినడంతో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం ప్రారంభమై రైతులు వరి నాట్లకు సిద్ధమవుతున్న సమయంలో కాలువలకు గండ్లు పడటం, పూడికలు పేరుకుపోవడం వల్ల నీటి సరఫరా నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మంగళవారం స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి రైతులతో కలిసి ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను పరిశీలించారు. కాలువల గట్లు తెగిపోవడం, లాకులు (గేట్లు) దెబ్బతినడం, కాలువల్లో పూడికలు పేరుకుపోవడం వల్ల నీరు వృథాగా పోతూ రైతులకు సాగునీరు అందడం లేదని ఆమె తెలిపారు. కాలువల గండ్లు పూడ్చి, పూడికతీత పనులు చేపట్టడంతో పాటు లాకులకు వెంటనే మరమ్మతులు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను సర్పంచ్ కోరారు. లేనిపక్షంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశీలన సందర్భంగా రైతులు తమ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. సాగునీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మడకం భద్రయ్య, ప్రసాద్, దివాకర్, గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి రెండు చుక్కలు

## - మండలంలో 99 శాతం పూర్తి

## - వైద్యాధికారి తరుణ్

అశ్వాపల్లి 30 జూన్ ప్రభాతవార్త:



పోలియో రహిత సమాజ నిర్మాణం మనందరి బాధ్యతని ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి భవిష్యత్తుకు భద్రతనివ్వడం మనందరి ప్రాథమిక కర్తవ్యమని వైద్య అధికారి తరుణ్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పోలియో చుక్కలు పిల్లల నిండు జీవితానికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తుందని పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికీ ఈ చుక్కలు వేయించాలని వారన్నారు. మండలంలో ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని మొత్తం 1719 మంది పిల్లలకు లక్ష్యంగా తీసుకున్నామని ఇందులో 17 బూత్ టీములు రెండు రూటు సూపర్వైజర్లు ఒకటి మొబైల్ టీం మరియు 39 మంది ఆశా కార్యకర్తలు సహకారంతో 99 శాతం పల్స్ పోలియో కార్యక్రమం జరిగిందని అన్నారు. ఒకవేళ పల్స్ పోలియో వేయించుకోనటువంటి వాళ్ళు ప్రభుత్వ వైద్యశాలలో పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవచ్చని అన్నారు.

# పాఠశాలల్లో నాణ్యమైన విద్య, పరిశుభ్ర వాతావరణం ఉండాలి

- మధ్యాహ్న భోజనంలో నాణ్యతలోపిస్తే చర్యలు తప్పవు
- పిల్లల ఆరోగ్యంతో పాటు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి
- ఆకస్మిక తనిఖీల్లో లోపాలు బహిర్గతమైతే సహించేది లేదు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 30:**

ప్రభుత్వ పాఠశాలలతో పాటు గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పరిశుభ్ర వాతావరణం ఉండేలా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ యంత్రాంగాన్ని ఆదేశించారు. అంతేగాక పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతలోపిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంతో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులను పరిశీలించారు. ఏడు, ఎనిమిదో తరగతి విద్యార్థినులతో మాట్లాడి వారికి అందుతున్న విద్యా సౌకర్యాలు, వసతి, భోజనం తదితర అంశాలపై ఆరా తీశారు. పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థుల వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఔటింగ్ రిజిస్టర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, బాలికలను తల్లిదండ్రులు లేదా అధికారికంగా అనుమతించిన సంరక్షకులతో మాత్రమే బయటకు పంపాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం కిచెన్ షెడ్‌ను పరిశీలించి విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉంచిన సరుకులను పరిశీలించారు. అనంతరం కిచెన్ షెడ్‌ను పరిశీలించి విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉంచిన సరుకులను తనిఖీ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్ మరమ్మతులు చేసేందుకు ఆలస్యం అవుతున్న కారణాలను అడిగి తెలుసుకుని, వెంటనే మరమ్మతులు పూర్తి చేసి విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో నమోదైన విద్యార్థుల సంఖ్య, హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సందర్భంగా పప్పు పలుచగా ఉండటంతో పాటు నాణ్యత లోపించిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం పరిశుభ్రంగా, పోషక విలువలతో, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. తాను మళ్లీ ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, ఆహార నాణ్యతలో లోపాలు పునరావృతమైతే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు సకాలంలో అందాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షి తమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని అన్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి నిరక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. తాగునీరు, పరిశుభ్రత, మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లపై ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాల పెంపుతో పాటు వారి ఆరోగ్యం, సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాలల్లో గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్ది విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు మరింత విశ్వాసం కలిగేలా విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, పోషకాహార నాణ్యతను మరింత మెరుగుపర్చాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, అదనపు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మనీషా, ఎంఈఓ జుంకీలాల్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాసీల్దార్ల నుంచి వచ్చిన జాబితాల ఆధారంగానే చెల్లింపులు

- ఉద్దేశపూర్వకంగా ఎవరికీ అన్యాయం చేయలేదు..
- ఖాతా వివరాల తప్పిదాలతో రూ.5 లక్షలు వెనక్కి వెళ్లాయి
- జిల్లా వ్యాప్తంగా 1872 మంది ఆపరేటర్లు పని చేశారు...
- వివరాలు వెల్లడించిన సీపీఓ సంజీవరావు

కొత్తగూడెం కలెక్టరేట్ , జూన్ 30 ప్రభాతవార్త:

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే డేటా ఎంట్రీ చెల్లింపుల విషయంలో ఉద్దేశపూర్వకంగా ఎలాంటి అవకతవకలు జరగలేదని సీపీఓ సంజీవరావు స్పష్టం చేశారు. తాసీల్దార్ల కార్యాలయాల నుంచి వచ్చిన జాబితాలు, ప్రొసీడింగ్స్ ఆధారంగానే అర్హుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ... తాసీల్దార్ల నుంచి వచ్చిన జాబితాలను జిల్లా కలెక్టర్‌కు పంపించి, కలెక్టర్ ఆమోదించిన ప్రొసీడింగ్స్ ప్రకారమే చెల్లింపులు జరిగాయని చెప్పారు. ప్రస్తుతం తమకు డబ్బులు అందలేదని చెబుతున్న వారి పేర్లు సంబంధిత తాసీల్దార్ల నుంచి అందిన జాబితాల్లో లేవని పేర్కొన్నారు. సర్వే నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు లేదా కాంట్రాక్ట్ ఉద్యోగులు ఒక కుటుంబానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే కుటుంబానికి రూ.14 చొప్పున పారితోషికం చెల్లిస్తారని వివరించారు. అయితే సర్వేను వేగంగా పూర్తి చేయడానికి అదనంగా బయటి వ్యక్తులతో డేటా ఎంట్రీ చేయిస్తే వారికి మాత్రమే కుటుంబానికి రూ.30 చొప్పున ప్రభుత్వం చెల్లించే విధానం అమల్లో ఉందని తెలిపారు. సర్వేను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్న ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో, వివిధ మండలాలకు చెందిన వివరాలను అవసరమైన చోట ఇతర ప్రాంతాల్లోనూ ఆన్‌లైన్ నమోదు చేసినట్లు చెప్పారు. సంబంధిత తాసీల్దార్లు సమర్పించిన ప్రొసీడింగ్స్‌లో ఉన్న వివరాల ఆధారంగానే పని చేసిన వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసినట్లు వెల్లడించారు. కొంతమంది ఇచ్చిన బ్యాంకు ఖాతా నంబర్లు తప్పుగా ఉండటంతో సుమారు రూ.5 లక్షల వరకు చెల్లింపులు తిరిగి ప్రభుత్వ ఖాతాకు వెళ్లినట్లు తెలిపారు. ఆ నిధులను తిరిగి విడుదల చేసి అర్హులకు అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వానికి లేఖ రాసినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఎలాంటి ఉద్దేశపూర్వక నిరక్ష్యం లేదని, అధికారిక రికార్డులు, తాసీల్దార్ల ప్రొసీడింగ్స్ ఆధారంగానే ప్రతి చెల్లింపు జరిగినట్లు ఆయన స్పష్టం చేశారు. అవసరమైతే దీనికి బలమైన సైడ్ లీడ్స్, బాక్స్ ఐటెమ్, లేదా హెడ్‌లైన్ ప్రత్యామ్నాయాలు కూడా సిద్ధం చేస్తాను.

- జిల్లా వ్యాప్తంగా 1872 మంది ఆపరేటర్లు...

| మండలం | ఆపరేటర్లు |
|---|---|
| కరకగూడెం | 36 |
| పినపాక | 56 |
| చర్ల | 56 |
| దుమ్ముగూడెం | 73 |
| అశ్వాపురం | 94 |
| మణుగూరు | 62 |
| ఆళ్లపల్లి | 22 |
| గుండాల | 23 |
| ఇల్లందు | 104 |
| టేకులపల్లి | 103 |
| జూలూరుపాడు | 52 |
| చండ్రుగొండ | 73 |
| అనుపురెడ్డిపల్లి | 62 |
| చుంచుపల్లి | 70 |
| సుజాతనగర్ | 57 |
| లక్ష్మీదేవిపల్లి | 43 |
| పాల్వంచ | 50 |
| బూర్గంపాడు | 103 |
| భద్రాచలం | 77 |
| ములకలపల్లి | 79 |
| అశ్వరావుపేట | 95 |
| కొత్తగూడెం కార్పొరేషన్ | 312 |
| మణుగూరు మున్సిపాలిటీ | 36 |
| ఇల్లందు మునిసిపాలిటీ | 45 |

మొత్తం 1872 మంది ఆపరేటర్లు పనిచేశారు.




# నకిలీ విత్తనాలు, పురుగుమందులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పాల్వంచ టౌన్, జూన్ 30, ప్రభాతవార్త:**




నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను అరికట్టడంతో పాటు యూరియా యాప్‌ను రద్దు చేసి, రైతు భరోసా నిధులను సకాలంలో విడుదల చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) డిమాండ్ చేసింది. మంగళవారం పాల్వంచ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐయూకేఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐయూకేఎస్ జిల్లా నాయకుడు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలరోజులు గడిచినా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని అన్నారు. యూరియా యాప్ విధానాన్ని రద్దు చేసి, గతంలో మాదిరిగా యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులను రైతులకు సులభంగా అందించాలని కోరారు. అలాగే ఎరువుల ధరలను తగ్గించి రైతులపై భారం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్ సీజన్ సాగు పనులు కొనసాగుతున్నప్పటికీ రైతు భరోసా నిధులు ఇప్పటికీ విడుదల కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు సంబంధించిన ఇతర సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం పాల్వంచ మండల నాయకుడు రాయబారపు వెంకటేశ్వర్లు, టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, జిల్లా నాయకులు వేల్పుల రమేష్, కుంజా భాస్కర్, నరేష్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై శిక్షణ

**పాల్వంచ టౌన్, జూన్ 30, ప్రభాతవార్త:**



పాల్వంచ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) రూపకల్పనకు సంబంధించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి పి.రాజారావు మాట్లాడుతూ, గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామ సభల ద్వారా ప్రాధాన్యత కలిగిన అభివృద్ధి పనులను గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధం, అంతర్గత సిమెంట్ కాంక్రీట్ రహదారులు, మురుగు కాలువలు, వీధి దీపాలు, విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం, మహిళలు మరియు బాలల సంక్షేమం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజల సూచనలు, అవసరాలను సేకరించి, అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ వార్షిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ప్రధాన లక్ష్యమని వివరించారు. శిక్షణలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక నిర్వహణ వ్యవస్థ వినియోగం, గ్రామ స్థాయి సమాచారం నమోదు, ప్రణాళికల రూపకల్పన, అమలు విధానం, ప్రభుత్వ మార్గదర్శకాలపై పంచాయతీ కార్యదర్శులకు సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయుడు మదార్ కృషి అభినందనీయం

**- ఘనంగా వీడ్కోలు పలికిన సర్పంచ్, ఉపాధ్యాయులు**



**మధిర జూన్ 30 ప్రభాతవార్త:**

హిందీ పండిట్ గా వృత్తిలో కొనసాగుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తుది వరకు పనిచేసిన ఉపాధ్యాయుడు షేక్ మదార్ కృషి సేవలు అభినందనీయమని ఖమ్మంపాడు సర్పంచ్ బట్ట అంజన్ బాబు అన్నారు. మంగళవారం ఆయన పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో హెచ్ఎం జి రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వీడుకోలు సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా సహచర ఉపాధ్యాయులు గ్రామస్తులు పంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున మదార్ దంపతులను దుస్సాలువలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తో పాటు సహచర ఉపాధ్యాయులు మాట్లాడుతూ 29 ఏళ్ల సుదీర్ఘ ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిలో 19 ఏళ్లు గ్రామంలోని పాఠశాలలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థ బలోపేతం కోసం ఉపాధ్యాయునిగా క్రమశిక్షణకు మారుపేరుగా పిఆర్టియు సంఘం నాయకునిగా నిడారంబరతతో విమర్శరహిత బాధ్యతలను నిర్వహించి గుర్తింపు పొందారని అన్నారు. సుదీర్ఘకాలం ఖమ్మంపాడు పాఠశాలలో పనిచేసిన ఆయనవృత్తి పట్ల అంకితభావం నిబద్ధతతో పనిచేస్తూ గ్రామంలో విద్యార్థులకు మార్గదర్శక బోధనలతో వారి ఉన్నత స్థితికి ఎదిగేందుకు కృషి చేశారని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శక నిలిచిన ఆయన ఇదే పరంపరను కొనసాగిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడావారుపాలుపంచుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పి సి చైర్మన్ బంక మాణిక్యమ్మ గ్రామస్థులు దిరిశాల రాము, మధుబాబు ఉపాధ్యాయులు ఆర్ బ్రహ్మారెడ్డి ఎండి జమీర్ వి.లక్ష్మారెడ్డి.. వి.లక్ష్మీ ్రప్రసన్న కే.సునీమాజీ ప్రధానోపాధ్యాయులు ఆర్ వి సత్య నారాయణ ఉపాధ్యాయుడు మదార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అష్టోత్తర కలశాభిషేకము

**ఎర్రుపాలెం, జూన్ 30, ప్రభాతవార్త:**



శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు జీర్ణోదరణ, ధ్వజ ప్రతిష్ట సహిత మహా కుంభాభిషేకం కార్యక్రమములో భాగంగా ఈరోజు ఉదయం 0700 ని"లకు చతుర్వేద పారాయణ, స్థానములు నవగ్రహ హోమములు అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారికి మరియు అలివేలు మంగమ్మ అమ్మవారికి అష్టోత్తర కలశాభిషేకము నీరాజన మంత్ర పుష్పముల కార్యక్రమము నిర్వహించటం జరిగినది. సాయంత్రం 0400 మన్యసూక్త హోమం, మూల మంత్ర హోమము నిర్వహించటం జరిగినది. ఈరోజు స్వామివారిని దర్శించుకున్న భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ దేవ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, వకుళ మాత స్టేడియం నిర్మాణదాత తుళ్లూరు కోటేశ్వరరావు, గ్రామస్తులు భక్తులతో పాటుగా ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతం: సీఎం రేవంత్ రెడ్డి

**చింతకాని ప్రభాతవార్త జూన్ 30:**



ఈరాష్ట్రంలో వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదిక నుండి రైతు భరోసా లో భాగంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి హాజరై, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకాటి శ్రీహరి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని రైతు వేదికల ద్వారా జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఇట్టి కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం చేయగా, చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అధికారులు, రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రాష్ట్రంలో వ్యవసాయం అంటే పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులను ఒక్కొక్కటిగా సరి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ లో భాగంగా 25 లక్షల 35 వేల మంది రైతులకు 20 వేల 677 ఒట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని, రైతు భరోసాలో భాగంగా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయల పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల రైతు భరోసా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ప్రస్తుతం 9 వేల కోట్ల రూపాయలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మొత్తంగా 36 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కొరకు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగానికి 30 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4 వేల కోట్ల రూపాయల బోనస్, 2 వేల కోట్ల రూపాయలతో పనిముట్లు, రైతు భీమా పథకం కొరకు 3 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. పౌర సరఫరాల సంస్థ ద్వారా రైతుల వద్ద నుండి 2 లక్షల 88 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 80 వేల కోట్ల రూపాయలు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేశామని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 1 లక్ష 75 వేల కోట్ల రూపాయలు వ్యవసాయ రంగం కోసం ఖర్చు చేయడం జరిగిందని, సరాసరి ప్రతి నెల 6 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నష్టాలలో ఉన్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను 1 వేయి కోట్ల లాభాలలోకి తీసుకురావడం జరిగిందన్నారు. సింగరేణి, విద్యుత్, ఆర్థిక, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేయడం జరిగిందని, రెవెన్యూ శాఖలో భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మి ్మ పథకంలో రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఇప్పటివరకు 11 వేల కోట్ల రూపాయలు ఆర్ టి సి సంస్థకు చెల్లించామని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా సౌర విద్యుత్ ప్లాంట్ల నిర్వహణ, పెట్రోల్ బంకులు నడిపించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, ..హైదరాబాద్ లోని ఐ.టి. సంస్థల మధ్య 1 వేయి కోట్ల రూపాయల భూమిని ఇందిరా మహిళ భవన్ కు కేటాయించి స్వయం సహాయక సంఘాల ద్వారా 150 షాపులు ఏర్పాటు చేసి నిర్వహణకు అవకాశం కల్పించడం జరిగిందని, రాష్ట్రంలో దాదాపు 8 వేల స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఒకేసారి సమావేశం నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రాలలో ఇందిరా మహిళా శక్తి భవనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా గ్రూప్ 1 నిర్వహించి 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరిగిందని, గ్రూప్ 2 లో 1 వేయి 100 మంది, అన్ని ప్రభుత్వ శాఖలలో దాదాపు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి కాలానుగుణంగా దిగుబడి వచ్చే పంట సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా ప్రభుత్వమని, ప్రతి రంగానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నాగులవంచ రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ దివాకర్ తో పాటు మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఏవో మానస, ఏఈఓ డి. కళ్యాణి అధికారులు, రైతులు పాల్గొన్నారు.




# రైతులకు పారదర్శకంగా యూరియా సరఫరా చేస్తాం...

- జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు...
- వానాకాలం పంటసాగుకు కావలసిన యూరియాకు కొరత లేదు...
- ఎరువుల గోడౌన్లు, విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

**చింతకాని ప్రభాతవార్త జూన్ 30:**



జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లలో, సేల్ పాయింట్లలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు 18832.34 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోగా, పాత నిల్వలను కలుపుకొని 24903.7 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో వచ్చిందన్నారు. ఇప్పటి వరకు 6071.13 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకం అయినట్లు కలెక్టర్ అన్నారు. మంగళవారం మండలం లోని నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్లలో నిల్వ ఉన్న యూరియా, ఇతర ఎరువులను పరిశీలించి, స్టాక్ వివరాల రిజిస్టర్ లో పొందుపరచిన వాటికి అనుగుణంగా నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఎరువుల బస్తాలు వచ్చాయి, ఎన్ని పంపిణీ చేశారు, ఇంకనూ ఎంత పరిమాణంలో నిల్వలు రావాల్సి ఉంది తదితర వివరాలను వ్యవసాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూరియా బుకింగ్ యాప్ పనితీరును కలెక్టర్ స్వయంగా రైతుల మొబైల్ ఫోన్ లో పరిశీలన చేసి యాప్ వల్ల సమకూరే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, యూరియ లభ్యత పై రైతులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్న యూరియా బుకింగ్ యాప్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఎరువుల పంపిణీ కోసం అమలు చేస్తున్నాయని, ఈ యాప్ వల్ల ఎలాంటి నష్టం లేదని, గత రబీ సీజన్లో కూడా రైతులకు ఇబ్బందులు లేకుండా అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు ఎరువులు పక్కదారి పట్టకుండా, పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా యూరియా పంపిణీకి బుకింగ్ యాప్ దోహదపడుతుందని, దీని విషయంలో రైతులు అపోహలకు గురి కావద్దని సూచించారు. జిల్లాతో పాటు మీ మండలంలో ఉన్న స్టాక్ వివరాలు కూడా యాప్ లో తెలుస్తాయని తెలిపారు. అదేవిధంగా యూరియా కు ప్రత్యామ్నాయ గా నానో యూరియా వాడకం వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన ఉండాలన్నారు. ప్రయోగాత్మకంగా కొంత పరిమాణంలో నానో యూరియాను వినియోగించి ఫలితాలను స్వయంగా పరిశీలించాలని రైతులకు సూచించారు. రైతులను నానో యూరియా కొనాలని డీలర్లు, బలవంతం చేయవద్దని, వారు కోరిన ఎరువులు మాత్రమే అందించాలని, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతులు పంటల అవసరంమేరకు మాత్రమే మోతాదుకు మించకుండా ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించే విధంగా, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార శాఖ అధికారి గంగాధర్, చింతకాని మండల తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్ ఎంపీడీవో శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల గుండెల్లో ఎర్ర (నీతి)సూర్యుడు...

- కమ్యూనిస్టులకు అడ్డాగా బాసిల్లిన పాతర్లపాడు...
- భూస్వాములకు, పెత్తందారులకు ఎదురొడ్డి నిలిచిన ధన్యజీవి..
- భూములను త్యాగం చేసిన దాతృత్వపు వ్యక్తత్వం...
- పోరాట యోధునికి యావత్తు కమ్యూనిస్టులు జోహార్లు..
- పాతర్లపాడు అభివృద్ధికి ఆయన కృషి వెలకట్టలేనిది...
- బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు సామినేని
- ప్రజల మదిలో నేతకు చిరస్థాయి శిల్ప రూపం ఏర్పాటు..
- నేడు విగ్రహావిష్కరణకు హాజరుకానున్న ప్రముఖులు...
- గ్రామానికి రానున్న బృందాకారత్ తమ్మినేని, పోతినేని..
- పదివేల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాట్లు





**చింతకాని ప్రభాతవార్త జూన్ 30 :**
రైతు ,కూలీ ,కార్మిక ,కర్షక పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉజ్వల భవిష్యత్తును పక్కనపెట్టి కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి కార్యకర్తగా తన ప్రస్థానాన్ని సాగించిన నేత సామినేని రామారావు.. విద్యార్థి దశ నుండి యువజన నాయకునిగా అంచలంచెలుగా ఉద్యమాల పురిటిగడ్డగా కమ్యూనిస్టులకు అడ్డగా బాసిల్లిన మధిర ప్రాంతంలో స్వతహాగా తనకంటూ ఓ ప్రత్యేకతను నిలుపుకున్న కామ్రేడ్ ఇతను... తనకున్న భూమిలో పేద వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు ఆసరా కల్పిస్తూ ఆవాసాలను ఏర్పాటు చేసుకునేందుకు భూమిని త్యాగం చేసిన దాతృత్వపు వ్యక్తిత్వం ఈయనది... రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా ఎర్రజెండా నీడన అవిశ్రాంతం నుండి విశ్రాంత యోధునిగా కొనసాగుతున్న ఈయన జీవనయానంలో ఆయనను గుర్తు తెలియని హంతకుల ముఠా అతికిరాతకంగా హతమార్చడం పాతర్లపాడు తో పాటు పల్లెలన్ని కన్నీరు పెట్టించింది.. హత్య జరిగి 8 నెలలు గడుస్తున్న హంతకులను గుర్తించడంలో కూడా పోలీసులు వైఫల్యం చెందడం నేటికి గ్రామస్తులు అభిమానులు కమ్యూనిస్టు శ్రేణులు జీర్ణించుకోలేని దుస్థితి... తమ మదిలో ఉన్న మహా నాయకుడికి గుర్తింపునిస్తూ భావితరాలకు ఆయనను గుర్తు చేసుకునే దిశగా శిల్ప రూపంతో ప్రతిష్ట చేసేందుకు గ్రామం సిద్ధమైంది.. ఒక కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజల చేత కీర్తింపబడి గుర్తింపును పొందిన సామినేని రామారావు కమ్యూనిస్టుగా ధన్యజీవి... మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు సామినేని రామారావును గుర్తు చేసుకుంటూ గ్రామస్తులు పార్టీ శ్రేణులు ఆయనకు నిలువెత్తు విగ్రహాన్ని గ్రామ ప్రదాన సెంటర్ లో ఏర్పాటు చేసి తమ మదిలోని ఆయనకు శాశ్వత రూపాన్ని ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.. బుధవారం నాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు సిపిఎం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యురాలు మాజీ ఎంపీ బృందా కారత్ జాతీయ కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు , పొన్నం వెంకటేశ్వర రావు లతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాతర్లపాడు గ్రామానికి బుధవారం రానున్నారు.. కమ్యూనిస్టుగా ప్రజల సమస్యల కోసం ఉన్నత కుటుంబాల్లో జన్మించిన పేద బడుగు బలహీన వర్గాల ఆత్మీయ బంధువుగా అడుగులేసిన ఆయన చనిపోయే (హత్య గావించబడే రోజు) వరకు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి విశ్రాంత నాయకునిగా అస్త్ర సన్యాసం చేసి బాధ్యతలు పాలుపంచుకుంటూ ముందుకు సాగారు...

## - 8 నెలలుగా తేలని నిందితుల జాడ:

ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో కమ్యూనిస్టు నాయకుడిగా రాష్ట్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన సామినేని రామారావు హత్య జరిగి 8 నెలలు అవుతున్న నేటి వరకు నిందితులను గుర్తించడంలో పోలీసులు వైఫల్యం చెందారా..? లేక రాజకీయ ఒత్తిడితో స్తబ్దతను పాటిస్తున్నారా..? అనేది ప్రశ్నగానే మారింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సి వంటి అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాలు అందుబాటులోకి వచ్చిన ప్రస్తుత తరుణంలో నేర పరిశోధన రంగంలో కూడా విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత కాలంలో నిందితులను గుర్తించడంలో దర్యాప్తు అధికారులు చేతులెత్తేయడం పై పై అనేక సందేహాలు వెలువెత్తుతున్నాయి.. విభిన్న కోణాల్లో విచారణ దర్యాప్తును కొనసాగించిన పోలీసులు రామారావు హత్యకు పాల్పడిన వ్యక్తుల సంగతి పక్కన పెడితే హత్యకు గల కారణాలు ఏమిటి అనేది గుర్తించలేకపోవడం ఖమ్మం జిల్లా పోలీస్ శాఖకు మాయని మచ్చగా మారిందని చెప్పక తప్పదు.. వ్యక్తిగత ,కుటుంబ ఆర్థిక కోణాల్లో, రాజకీయ కోణాల్లో అనేక రకాలుగా దర్యాప్తు చేసిన పోలీసులు...బాధిత కుటుంబం ఆరోపించిన క్రమంలో పలువురికి పాలిగ్రాఫ్ టెస్టులను నిర్వహించినప్పటికీ ఎటువంటి చిన్న క్లూ కూడా లభించకపోవడం ఈ కేసులో ట్విస్ట్ గా మారింది...

## - రామారావు హత్యతో ఎవరికి మేలు......

పార్టీ కార్యకలాపాలకు సామాన్య కార్యకర్తగా మాత్రమే పని చేస్తూ గ్రామంలో ఉంటున్న సామినేని రామారావు ను హత్య చేయవలసినంత అవసరం ఎవరికి ఉన్నదనేది పెద్ద ప్రశ్నగా మారింది.. రాజకీయంగా మండలంలో బలమైన నాయకుడుగా ఉన్న సందర్భంలో కూడా రాజకీయంగా భౌతిక కవ్వింపులు లేని పరిస్థితులు కొనసాగుతూ వస్తున్న రెండు దశాబ్దాల కాలంలో ప్రత్యేకంగా ప్రత్యర్థులు అనేవారు రాజకీయ విమర్శల వైరుధ్యాలే తప్ప భౌతిక దాడులకు పూనుకోని నేపథ్యం సాధారణంగా కొనసాగుతూ వస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో అతికిరాతకమైన రీతిలో ఆయనను తన ఇంటి ఆవరణములోనే హత్య చేయడం పై ఆక్రందనలు ఆవేదనలు అభిమాన పురోదనలు నాయకునీగా తోడు నిలిచిన జ్ఞాపకాల నుంచి పాతర్లపాడు ప్రజలు మదిని మరల్చ లేకపోయారంటే ఆయన వ్యక్తిత్వానికి నాయకత్వానికి ఏ మేరకు గుర్తింపు ఉందో చెప్పకనే చెప్పవచ్చు...

కారణాలు ఏవైనా ఓ మనిషిని కిరాతకంగా హత్య చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించడం జరిగింది. అయితే ఈ కేసులో నిందితులు ఎవరనేది గుర్తించడంలో జరుగుతున్న తాత్సారం మాత్రం గ్రామంలోను మండలంలోను అధికార పార్టీ కాంగ్రెస్ ,వామపక్ష పార్టీ సిపిఎం మధ్య అంతులేని అగాధాన్ని మిగిల్చాయని మాత్రం చెప్పవచ్చు..

## - సామినేనికి జోహార్లర్పిస్తున్న ప్రాతర్లపాడు.....

తమ నాయకుడు తమ నుండి దూరమై ఎనిమిది నెలలు గడుస్తున్నా ఆయన జ్ఞాపకాలను మర్చిపోలేని గ్రామస్తులు గ్రామంలో ఆయన చిరస్థాయి గుర్తింపు ను ఆయన రూపాన్ని శిల్పంగా మార్చి ఆత్మీయ మనసుతో అభిమానించుకొని పలకరించుకునేందుకు వీలుగా నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఖమ్మం జిల్లా తో పాటు ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దు పట్టణాలు ,గ్రామాల నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు అభిమానులు పాతర్లపాడుకు రానున్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జాతీయ పొలిటి బ్యూరో సభ్యులు బృందా కారత్ తమ్మినేని వీరభద్రం రాష్ట్ర పార్టీ నాయకులు పోతినేని సుదర్శన్ రావు పొన్నం వెంకటేశ్వరరావు తో పాటు జిల్లా నాయకత్వం పార్టీ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం నేపథ్యంలో పాతర్లపాడు గ్రామం ఎరుపెక్కి శ్రేణులు రాకతో ఎర్రదండుగా మారనుంది...

# పకడో... పకడో... "పట్టుకోండి చూద్దాం"

- రక్షక భటులకు వాట్సాప్ మట్కా సవాల్...
- "వాట్సాప్ గ్రూపులే" మట్కా అడ్డా
- టెక్నాలజీ అడ్డుపెట్టుకుని కొత్త ట్రెండ్...

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 29 ప్రభాతవార్త:**
ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రపంచం ఉరకలు పెడుతోంది. అయితే ఇదే టెక్నాలజీ ని ఉపయోగించుకొని కొంత మంది తమ అక్రమ దందాను కొనసాగిస్తున్నారు. దీనికి తోడు ఆన్లైన్ వేదికగా వాట్సాప్ గ్రూపులు మట్కా అడ్డాగా మారాయని చెప్పక తప్పడం లేదు ఒకప్పుడు నిర్మానుష ప్రాంతాల్లో లేదా ఎవరో ఒక ఇంట్లో అందరూ కలిసి కూర్చుని ఆడే ఈ మట్కా ఇప్పుడు స్మార్ట్ ఫోన్లలో ఆడుతుండడంతో రక్షకభటులకు సవాల్గా మారిందని చెప్పక తప్పదు. సందులు గొందుల్లో రహస్యంగా సాగిన మట్కా దందా ఇప్పుడు స్మార్ట్‌ఫోన్‌లోకి దూరిపోయింది. పోలీసుల కళ్లు కప్పి, టెక్నాలజీ అడ్డుపెట్టుకుని క్షణాల్లో లక్షలు చేతులు మారుస్తున్నారు. "మా నెట్‌వర్క్‌ను టచ్ చేసే దమ్ముందా?" అన్నట్లు ఖాకీలకే సవాలు విసురుతున్నారు మట్కా కింగ్‌పిన్‌లు.

## - రక్షక భటులకు వాట్సాప్ మట్కా సవాల్...

మారుతున్న టెక్నాలజీ కి నగరం, పల్లె అనే తేడా లేకుండా ఈ వాట్సాప్ మట్కా వైరస్ పాకిపోయింది. నమ్మకస్తులతో రహస్య గ్రూపులు క్రియేట్ చేసి, కొత్త వారికి నో ఎంట్రీ. పాత కస్టమర్ గ్యారెంటీ ఇస్తేనే గ్రూప్‌లోకి ఎంట్రీ.˝కళ్యాణ్, మిలాన్, రాజధాని్ పేర్లతో రోజుకు పదిసార్లు ఆట. కోడ్ భాషలో చాటింగ్, నంబర్లతోనే వ్యవహారం. లాఠీలు, జీపులతో ఈ హైటెక్ దందాను ఆపడం కష్టం. సైబర్ క్రైమ్ టీంతో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ దింపి, అనుమానిత బ్యాంక్ ఖాతాలు, యూపీఐ లావాదేవీలపై నిఘా పెడితేనే ఈ నెట్‌వర్క్ గుట్టు రట్టు అవుతుంది. లేకపోతే ˝వాట్సాప్ మట్కా అనే







మహమ్మారి సమాజాన్ని ఇంకా నాశనం చేస్తుంది.

## - రోడ్డున పడుతున్న కుటుంబాలు

ఒక్క రూపాయి కూడా చేతికి ఇవ్వరు. అంతా గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం. నగదు జాడ లేకపోవడంతో పోలీసులకు చిక్కడం లేదు. అనుమానం వచ్చిందో.. సెకన్లలో గ్రూప్ డిలీట్. మరో నంబర్‌తో కొత్త గ్రూప్ రెడీ. ఫేక్ సిమ్‌లు, ఇతర రాష్ట్రాల నుంచి ఆపరేషన్. టెక్నాలజీని అడ్డుపెట్టుకుని పోలీస్ వ్యవస్థనే ఆటాడుకుంటున్నారు. "రూపాయి పెడితే వంద వస్తుంది" అనే ఆశతో కూలీలు, డ్రైవర్లు, యువత ఈ ఉచ్చులో పడుతున్నారు. మొదట్లో వంద, తర్వాత వెయ్యి, చివరికి లక్షల అప్పు. జీతం డబ్బులు, పిల్లల ఫీజు డబ్బులు కూడా మట్కాకే తగలేస్తున్నారు. అప్పుల బాధతో ఆత్మహత్యలు, కుటుంబ కలహాలతో ఎన్నో ఇళ్లు చిన్నాభిన్నం అవుతున్నాయి.

# ఉద్యోగుల క్వార్టర్స్ కేటాయింపు కౌన్సిలింగ్

**రుద్రంపూర్, జూన్ 30 ప్రభాతవార్త:**



రుద్రంపూర్ లోని ఆర్సిఓఏ క్లబ్‌లో సీనియారిటీ ప్రామాణికంగా ఎస్సిడబ్ల్యూఏ ఉద్యోగుల క్వార్టర్స్ కేటాయింపు సంబంధిత కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో ఎస్సి, ఎంసీ, ఎంహెచ్, సి2 ,టీ2, ఎండీ క్వాటర్స్ కేటాయింపు సంబందిత కౌన్సిలింగ్ ప్రక్రియ మొత్తం యజమాన్యం , కమిటీ సభ్యులు, యూనియన్ ప్రతినిధులు, సంబంధిత అధికారుల సమక్షంలో నిర్వహించబడింది. క్వార్టర్స్ కేటాయింపుకు సంబంధించిన విధానాలు, అర్హతలు, ప్రాధాన్యత క్రమం తదితర అంశాలపై అధికారులచే ఉద్యోగులకు వివరించబడింది. మొత్తం 82 మంది కొత్తగూడెం ఏరియాకు చెందిన ఉద్యోగులు కౌన్సిలింగ్ నమోదు చేసుకున్నారు. ఇందులో 23 మంది క్వార్టర్స్‌ను ఎంపిక చేసుకున్నారు , 40 మంది గైర్హాజరు కాగా, 19 మంది ఆసక్తి చూపలేదు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఎం. గోవిందరావు, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, డీజీఎం (ఈ ఎం) క్రిస్టోఫర్, ఇన్‌చార్జ్ హెచ్ఓడీ (సివిల్) కె. రాజారాం, డివైపీఎం జి. హరీష్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తండ్రికి తగ్గ తనయుడు... సేవాస్ఫూర్తికి చిరునామా డాక్టర్ నియాజ్ ఫర్ హత్

- రాజకీయ వారసత్వం నుంచి ప్రజాసేవ వైపు...
- వైద్య వృత్తిని ఎంచుకున్న మహోన్నత ప్రయాణం
- ప్రాణాలను కాపాడటమే పరమ ధ్యేయంగా ముందుకు సాగుతున్న యువ ఛాతి వ్యాధుల నిపుణుడు
- కోవిడ్ యోధుడిగా కీర్తి..
- 1200 పడకల ఆసుపత్రి నిర్వహణలో విశేష సేవలు
- తండ్రి కలను నిజం చేసిన తనయుడు...
- మానవత్వమే మహా మతమని నిరూపించిన వైద్యుడు



**ఖమ్మం వైద్య విభాగం,జూన్ 30(ప్రభాతవార్త):** వైద్య వృత్తి కేవలం ఉపాధి మార్గం కాదు... అది మానవత్వానికి ప్రతిరూపం, బాధలో ఉన్నవారికి భరోసా, ప్రాణాలను కాపాడే పవిత్ర యజ్ఞం. అలాంటి సేవాధర్మాన్ని జీవిత లక్ష్యంగా ఎంచుకుని, తండ్రి ఆశయాలను తన వృత్తి ద్వారా సాకారం చేస్తున్న యువ వైద్య నిపుణుడు డాక్టర్ నియాజ్ ఫర్ హత్.రాజకీయాల్లో ప్రజల మధ్య విశ్వాసాన్ని సంపాదించిన ప్రముఖ నాయకుడు షేక్ బుడాన్ బేగ్, తన కుమారుడు సమాజానికి మరింత ప్రత్యక్షంగా సేవ చేయాలనే సంకల్పంతో వైద్య విద్య వైపు ప్రోత్సహించారు. తండ్రి ఆకాంక్షలను గౌరవించి, తన ప్రతిభతో వైద్య రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన డాక్టర్ నియాజ్ ఫర్ హత్ నేడు వేలాది మంది రోగులకు ఆశాకిరణంగా నిలుస్తున్నారు.ఖమ్మం నగరంలోని బాలాజీనగర్‌లో గల మెడిషైన్ హాస్పిటల్ ద్వారా డాక్టర్ నియాజ్ ఫర్ హత్, ఆయన సతీమణి డాక్టర్ షమా ఫిర్ దౌస్ ప్రజలకు నిరంతర వైద్య సేవలను అందిస్తున్నారు. 24 గంటల ల్యాబ్, ఫార్మసీ, ఎమర్జెన్సీ మరియు క్రిటికల్ కేర్ సేవలతో ఈ ఆసుపత్రి ప్రజలకు అండగా నిలుస్తోంది.డాక్టర్ నియాజ్ ఫర్ హత్ ప్రాథమిక విద్యను ఖమ్మంలోని ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్‌లో, పదవ తరగతిని నిర్మల్ హృదయ్ స్కూల్‌లో పూర్తిచేశారు. అనంతరం గుంటూరులోని వికాస్ మెయిన్ క్యాంపస్‌లో ఇంటర్మీడియట్ చదివి, విజయవాడ శ్రీ చైతన్య కళాశాలలో లాంగ్ టర్మ్ కోచింగ్‌తో ఎంబీబీఎస్‌లో ప్రవేశం సాధించారు.బెంగళూరులోని రాజరాజేశ్వరి మెడికల్ కాలేజీలో 2015లో ఎంబీబీఎస్ పూర్తి చేసి, 2019లో శ్వాసకోశ వ్యాధుల విభాగంలో ఎండీ పట్టా పొందారు. అనంతరం అదే క్యాంపస్‌లోని డాక్టర్ ఎం.జి.ఆర్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో పరిపాలనా విభాగం డిప్యూటీ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వహించారు.కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన 2020, 2021 సంవత్సరాల్లో కర్ణాటక రాష్ట్రంలోని రామనగర జిల్లాకు కోవిడ్19 నోడల్ అధికారిగా సేవలందించారు. 1200 పడకల ఆసుపత్రి నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా చేపట్టి వేలాది మంది రోగుల ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించారు.ఆ సేవలకు గుర్తింపుగా ప్రస్తుత కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ కనకపురలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వారిని "కోవిడ్ వారియర్స్"గా ఘనంగా సన్మానించడం విశేషం. అది కేవలం ఒక సత్కారం మాత్రమే కాదు... మానవత్వానికి అంకితమైన సేవలకు సమాజం అందించిన గౌరవం.ఇక ఆయన సతీమణి డాక్టర్ షమా ఫిర్ దౌస్ కూడా క్రిటికల్ కేర్ అండ్ డయాబెటాలజిస్ట్‌గా బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి వ్యాధుల చికిత్సలో విశేష సేవలు అందిస్తూ వైద్య దంపతులుగా ప్రజల మన్ననలు పొందుతున్నారు.డాక్టర్ నియాజ్ ఫర్ హత్ తండ్రి షేక్ బుడాన్ బేగ్ రాజకీయరంగంలో ప్రజానాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. వామపక్ష భావాజాలం కలిగి విద్యార్థి దశలో రాడికల్స్ స్టూడెంట్ యూనియన్ నాయకుడిగా పనిచేశారు. అనంతరం తెలంగాణ మలిదశ ఉద్యమంలో కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు ఆత్మీయ సహచరుడిగా నిలిచి, రెండు పర్యాయాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షునిగా సేవలందించారు. 2014లో పార్లమెంట్‌కు పోటీ చేయడంతో పాటు తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు.స్వాతంత్ర్య సమరయోధుల వారసత్వాన్ని అందిపుచ్చుకున్న బుడాన్ బేగ్ కుటుంబం ప్రజాసేవనే పరమావధిగా భావించింది. అదే విలువలను తన కుమారుడిలో నాటిన తండ్రి, రాజకీయ నాయకుడిగా ప్రజలకు సేవ చేస్తూనే, సమాజానికి ఒక గొప్ప వైద్యుడిని అందించాలన్న తన కలను సాకారం చేసుకున్నారు.ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన తండ్రికి తగ్గ తనయుడిగా, వైద్య సేవలనే జీవన ధ్యేయంగా ఎంచుకున్న డాక్టర్ నియాజ్ ఫర్ హత్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తెల్లకోటు ధరించిన ప్రతి వైద్యుడి వెనుక ఒక సేవా తపన, ఒక మానవీయ హృదయం ఉంటుందనే విషయాన్ని ఆయన జీవితం మరోసారి చాటిచెబుతోంది.ఈ డాక్టర్స్ డే సందర్భంగా ప్రాణదాతలైన వైద్యులందరికీ వందనాలు... సమాజం కోసం తమ జీవితాలను అంకితం చేస్తున్న ప్రతి డాక్టర్‌కు కృతజ్ఞతాభివందనాలు.



## హార్వెస్ట్‌లో విద్యార్థుల ఎన్నికలు

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 30ప్రభాతవార్త:** విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, ప్రజాస్వామ్య పద్ధతులలో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి తమ విద్యాసంస్థల్లో ప్రతి సంవత్సరం విద్యార్థి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం కూడా ఈ.వి.ఎం. ఓటింగ్ విధానంలో విద్యార్థి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతి రెడ్డి తెలిపారు.మంగళవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన విద్యార్థి ఎన్నికల కోసం 4 పోలింగ్ బూతులను, 8 ఈ.వి.ఎం లను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిజమైన లోక్ సభ, శాసనసభ ఎన్నికలను తలపించే విధంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని వారు వివరించారు. ఈ ఎన్నికలలో విజేతలయిన వారిని అభినందిస్తూ, పారదర్శకంగా ఓటింగ్ నిర్వహించి భావి పౌరులైన నేటి విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ పట్ల అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం పాఠశాలలో అమలుచేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో



చీఫ్ ఎలక్షన్ కమీషనర్గా సీనియర్ ఉపాధ్యాయులు సోషల్ డిపార్ట్ మెంట్ హెడ్ వి.ఎస్.ఎన్.మూర్తి వ్యవహరించారు. అలాగే ఎలక్షన్ మెంబర్లుగా సోషల్ డిపార్ట్ మెంట్ టీచర్స్ రాజరాజేశ్వరి, వేణుగోపాల్, రామారావు, షమీర్, వెంకటేశ్వర్లు, దాసు, నిర్మల, అల్విన్ జిమ్మి , సుజాత వ్యవహరించారు. పోలింగ్ సిబ్బందిగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరికి తోడ్పాటును అందిస్తూ విద్యార్థులను సక్రమమైన మార్గంలో ఎన్నికల నిర్వహణకు ఎన్.సి.సి క్యాడెట్స్ కృషి అభినందనీయం అని హార్వెస్ట్ యాజమాన్యం తెలియజేశారు.

## తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడిగా అప్పని శంకర్‌రావు

- ఉద్యోగ భద్రత కల్పించి, పనికి తగ్గ వేతనం చెల్లించాలి
- టిపియుఎస్ జిల్లా ఇన్చార్జి మారేపల్లి వెంకట్

**ఖమ్మం,టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగ సంఘం(టిపియుఎస్) జిల్లా అధ్యక్షుడిగా అప్పని శంకర్‌రావును నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్‌ఛార్జి మారేపల్లి వెంకట్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆన మాట్లాడుతూ శంకర్‌రావు నియామకం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు సమక్షంలోజరిగినట్లు తెలిపారు. ప్రయివేట్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత కోసం తమ సంఘం పోరాడుందన్నారు. జిల్లా




అధ్యక్షులు అప్పని శంకర్‌రావు మాట్లాడుతూ ప్రయివేట్ ఉద్యోగుల పనిగంటలు తగ్గించాలని, అదనపు గంటలు పని చేస్తే దానికి తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, మహిళా ఉద్యోగులకు రవాణాసౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రయివేట ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ సంఘంకృషి చేస్తుందన్నారు. త్వరలోనే సంఘ సభ్యత్వాన్ని ప్రారంభించి పూర్తి స్థాయి కమిటీనిఎన్నకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కోటి, సెక్రటరీరామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ రాజా రత్నం, పట్టణ కార్యదర్శి షేక్ రాజిఖ్ తదితరులుపాల్గొన్నారు.




## ఐదుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ

- ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం క్రైమ్, జూన్ 30 ప్రభాతవార్త:** పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 37 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో సేవలందించిన మల్లెంపాటి తిరుమలరావు, పెయ్యాల ప్రసాద్, సాలి పాపయ్య, అలాగే 36 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించిన మట్టూరి సత్యనారాయణ, కుప్పా వెంకట విశాల్ కుమార్ పదవీ విరమణ పొందారు. వీరికి జిల్లా ఎస్పీ శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులు తమ పోలీసు సేవా అనుభవాలను పంచుకున్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు శాఖలో దీర్ఘకాలం పాటు ప్రజలకు అంకితభావంతో సేవలందించిన అధికారులను నూతన పోలీసు సిబ్బంది ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షి ంచారు. వ్యాయామం, యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం నుంచి రావాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలు సకాలంలో అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు సుధాకర్, లాల్ బాబు, కృష్ణారావు, పోలీసు అధికారుల సంఘం సభ్యులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ



# మణుగూరు ఏరియాలో 171 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

## - ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా గత నెలలో నిర్దేశిత లక్ష్యం కంటే అద్భుతంగా 171 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించిందని ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన మంగళవారం జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నెలలో 6,48,500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను రికార్డు స్థాయిలో 11,07,882 టన్నుల ఉత్పత్తి సాధించామన్నారు. అలాగే ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు (తొలి త్రైమాసికం) 25,62,500 టన్నుల లక్ష్యానికి గాను 32,40,075 టన్నుల (126 శాతం) ప్రొగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు వివరించారు. రవాణా పరంగా జూన్ నెలలో 11,44,812 టన్నులు, ఏప్రిల్ నుంచి జూన్ వరకు మొత్తంగా 33,03,797 టన్నుల బొగ్గును రవాణా చేశామన్నారు. మరోవైపు ఓవర్ బర్డెన్ (ఓబీ) తొలగింపులో జూన్ నెల లక్ష్యం 11 లక్షల క్యూబిక్




మీటర్లకు గాను 8,84,000 క్యూబిక్ మీటర్లు (80 శాతం), ప్రొగ్రెస్సివ్‌గా 35 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 27,58,000 క్యూబిక్ మీటర్ల (79 శాతం) మేర ఓబీ తీసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేశ్, ఏజీఎం (ఐఈడి) సిహెచ్. రాంబాబు, డిజీఎం (సర్వే) ఎల్. దయాకర్, పీకేఓసీ, మణుగూరు పీవో లు వెంకటరామారావు, ఈ శ్రీనివాస్ డివైసీఎంఓ డాక్టర్ జ్యోతిర్మాయి, సీనియర్ ఎస్టేట్స్ అధికారిణి కె. స్వప్న, పర్యావరణ అధికారి జె. శ్రీనివాస్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేశ్, డివైపిఎం బి. శ్యామ్ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సివిల్) రాంచరణ్ పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## - మణుగూరు మున్సిపాలిటీ అధికారులతో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30:**

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.ఆయన మంగళవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులతో ఆయన వర్షాకాల సన్నాహక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన, అంతర్గత రహదారుల మరమ్మతులను వేగవంతం చేయాలని, వర్షపు నీరు నిల్వ కాకుండా కాలువలు, డ్రైనేజీలను పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని ఆదేశించారు. మురుగునీటి పారుదల వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూడటంతో పాటు పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం



చేయాలన్నారు. ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, అవసరమైన యంత్రాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే పాయం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవ్ మణుగూరు బంద్ విజయవంతం

**మణుగూరు, ప్రభాతవార్త జూన్ 30:**

సేవ్ మణుగూరు పేరిట అఖిలపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన మణుగూరు పట్టణ బంద్ మంగళవారం విజయవంతమైంది. పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్‌ను ప్రైవేటుపరం చేయకుండా సింగరేణికే కేటాయించాలని, మణుగూరు ఓసీ ఎక్స్ టెన్షన్ కు అనుమతులు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల నాయకులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించి, అంబేద్కర్ సెంటర్లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్ష పార్టీల నాయకులు దుర్గ్యాల సుధాకర్ , వాసిరెడ్డి చలపతిరావు, రూపురెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో ఇంకా 25 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని, డిప్ సైడ్ బ్లాక్‌ను ప్రైవేటుపరం చేస్తే కార్మికులను ఇతర ప్రాంతాలకు తరలించాల్సి వస్తుందని, ఫలితంగా ఈ ప్రాంత అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారుతుందని




ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బంద్‌కు చాంబర్ ఆఫ్ కామర్స్, వర్తక, వ్యాపార, విద్యా సంస్థలు, వివిధ అసోసియేషన్లు, పీవీ కాలనీ వ్యాపారస్థులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి దుకాణాలు మూసివేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్నా లక్ష్మీ ్మకుమారి, జక్కుల రాజబాబు, గడ్డం వెంకటేశ్వర్లు, తోట రమేష్, ఇమామ్ ఉద్దీన్, తేనేటి నారాయణ, మద్దెల భద్రయ్య, తాటి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30:**



మణుగూరు మండలం తొగ్గూడెం గ్రామంలోని సమ్మక్క - సారలమ్మ దేవాలయ అభివృద్ధి పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనుల ద్వారా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆలయ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్ది భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాండ్‌బోర్‌ను ఆయన ప్రారంభించారు. దీనిద్వారా భక్తులకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం లభించనుండటంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవీ విరమణ సన్మానోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30:**

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా ఇంజినీర్‌గా విధులు నిర్వహించిన ఆర్. శ్రీనివాస్ మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో ఏజిఎం (పర్సనల్) ఎస్. రమేశ్ అధ్యక్షతన ఆయనకు ఘనంగా ఆత్మీయ సత్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం డి. వెంకట రామారావు, మణుగూరు ఓసీ పిఓ ఈ.శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ బి. మధన్ నాయక్,ఏరియా అధికారులు రామన్ వి పథక్, ఎల్. దయాకర్, సుదర్శన్, కె. స్వప్న, జె. శ్రీనివాస్ రావు, కె. శ్రీనివాస్, పి. రమేశ్, బి. శ్యామ్ ప్రసాద్, సాయిల సురేశ్, రాంబాబు, ఇతర అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







# మణుగూరు లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30:**



మణుగూరు పట్టణలోని డివి ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు 32వ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. క్లబ్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ అధ్యక్షతన సోమవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో నూతన ప్రెసిడెంట్ గా దొబ్బల వెంకటప్పయ్య, సెక్రటరీగా కత్తి రాము, ట్రెజరర్ గా మేదరమట్ల యాదగిరి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. ఇన్స్టాలేషన్ ఆఫీసర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, ఇండక్షన్ ఆఫీసర్ లయన్ ఎం. ప్రభాకర్ రెడ్డి, లయన్ ఎడవల్లి కృష్ణ, లయన్ లగడపాటి ప్రభాకర్‌లతో కలిసి నూతన కమిటీకి గ్యాంగ్ అండ్ గ్రావెల్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతన ప్రెసిడెంట్ దొబ్బల వెంకటప్పయ్య గతంలో పాత మణుగూరు సర్పంచ్‌గా సేవలందించి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంతంలో గత 31 ఏళ్లుగా లయన్స్ క్లబ్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఈ క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ ముత్తం శెట్టి నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ మగువ ప్రెసిడెంట్ వన్నం నాగదేవి, నల్లగట్ల సత్య ప్రకాష్, గాజుల రమేష్ కుమార్, కముజు చంద్రమోహన్, చింతపల్లి రాంబాబు, ఎం. శ్రీనివాసరావు, ఆడబాల నాగేశ్వరరావు, దుగ్గి సతీష్, ఎల్లారెడ్డి, డాక్టర్ దుస్సా సమ్మయ్య, గాజుల పూర్ణచంద్రరావు, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ శశిధర్, మేదరమట్ల లక్ష్మీ ్మ, బండారు వాణి, వాసవి క్లబ్ సభ్యులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో రెండో రోజుకు చేరిన సింగరేణి అధికారుల నిరాహార దీక్ష

**మణుగూరు, ప్రభాతవార్త, జోన్ 30:**

కోల్ ఇండియా తరహాలో సింగరేణిలోనూ పే అప్‌గ్రేడేషన్‌ను వెంటనే అమలు చేయాలని, గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పర్‌ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీ ఆర్ పీ )ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియాలో సింగరేణి అధికారులు చేపట్టిన నిరాహార దీక్ష లు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి . ఈ దీక్షలో ఏరియాలోని సుమారు 180 మంది అధికారులు ఏకతాటిపైకి వచ్చి ఉత్సాహంగా పాల్గొనగా, తొలిరోజు దీక్షా శిబిరాన్ని ఏఐటీయూసీ , ఐఎన్టీయూసీ , టీబీజీకేఎస్ కార్మిక సంఘాల నాయకులు, డెలిగేట్లు సందర్శించి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. సింగరేణి యాజమాన్యం, తెలంగాణ ప్రభుత్వం స్పందించి అధికారుల న్యాయబద్ధమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. రెండో రోజు దీక్షలో ఏరియా అధికారులు వరుణ్ కుమార్, సురేష్ కుమార్, యాస శ్రీనివాస్, కె. నరేష్ కుమార్, పి. నగేష్ కుమార్, శ్రీకాంత్, యుగేందర్, వినోద్ కుమార్, జమ్మి రాజేష్, కేశవరావు, శివప్రసాద్ కూర్చున్నారు. మిగతా అధికారులు శిబిరానికి చేరుకుని వారికి సంఘీభావం తెలిపారు.



# గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై గ్రామసభ



**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బోడా బాలునాయక్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష ్యంగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జి పి డి పి) రూపకల్పనలు 9 నిర్దేశించిన తొమ్మిది ప్రధాన థీమ్స్ అంశాలు వాటి లక్షల పై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు గ్రామ అభివృద్ధికి దిక్సూచి 9 థీమ్స్ పేదరిక నిర్మూలన, ఆరోగ్య భారతం, బాలల సంరక్షణ, జల సమృద్ధి, పచ్చదనం పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు, సామాజిక భద్రత, సుపరి పాలన, మహిళా సాధికారత, వంటి నినాదాలను గ్రామ ప్రజల సూచనలు స్థానిక అవసరాలను పూర్తిస్థాయిలో తీసుకుని అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తాం ప్రతి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తే గ్రామ అభివృద్ధి లో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని సర్పంచ్ బోడ బాలు నాయక్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ అనంతల వసంత, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన టీడీపీ నేత బాసాని నాగేశ్వరరావును పరామర్శించిన ముద్రగడ వంశీ



**ఇల్లందు అర్బన్, జూన్ 30, ప్రభాతవార్త:**

ఇల్లందు మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు బాసాని నాగేశ్వరరావు ఇటీవల ముదిగొండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని మమత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, ఇల్లందు మండలం విజయలక్ష్మీ ్మనగర్ సర్పంచ్, టీడీపీ నాయకుడు చాందావత్ రమేష్‌బాబుతో కలిసి సోమవారం మమత ఆస్పత్రికి వెళ్లి నాగేశ్వరరావును పరామర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. నాగేశ్వరరావు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, త్వరలోనే కోలుకుంటారని వైద్యులు వారికి తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో ఫోన్‌లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాట్లాడేలా ఏర్పాట్లు చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోగేలా రాజేష్, శ్యామ్ పొదిలా, నాని తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి: పీడీఎస్‌యూ డిమాండ్




**ఇల్లందు అర్బన్, జూన్ 30, ప్రభాతవార్త:**

ప్రైవేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కై అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న వ్యాపారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకుడు గంగాధర్ గణేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇల్లందు పట్టణంలోని చంద్ర కృష్ణమూర్తి భవన్‌లో నిర్వహించిన పీడీఎస్‌యూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను పట్టించుకోకుండా ప్రైవేట్ విద్యాసంస్థలు బుక్‌స్టాల్ నిర్వాహకులతో కుమ్మక్కై పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, టైలు, బెల్టులు తదితర వస్తువులను తమకు నచ్చిన ధరలకు విక్రయిస్తూ లక్షల రూపాయల లాభాలు ఆర్జిస్తున్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు కమిషన్లకు ఆశపడి విధుల నిర్వహణలో నిరక్ష ్యం వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలను అమలు చేయాల్సిన అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ప్రభుత్వ జీవో నెం. 91 ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థలు పాఠ్యపుస్తకాల వ్యాపారం చేయకూడదని స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీంతో అధికారులు, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల మధ్య కుమ్మక్కు ఉందనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. మధ్యతరగతి, పేద కుటుంబాలు తమ వార్షిక ఆదాయంలో 40 శాతానికి పైగా స్కూల్ ఫీజులు, పాఠ్యపుస్తకాల కొనుగోలుకే వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొందని, ఇది వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, పాఠ్యపుస్తకాల వ్యాపారాన్ని అధికారులు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఫీజులు, పుస్తకాల అధిక ధరలను నియంత్రించే వరకు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో లక్ష్మీ ్మనారాయణ, ఆయుష్, చరణ్, నికిల్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఉద్యోగులు మేధావుల సమావేశంలో పాల్గొన్న హాథిరాం నాయక్

**టేకులపల్లి, ప్రభాతవార్త:**





గిరిజన ఉద్యోగస్తుల మేధావుల సమావేశంలో హాజరై పాల్గొన్న గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి, హాతిరాం నాయక్ బిజెపి నిర్వహించిన వికసి తెలంగాణ ఆదివాసి గిరిజన తెలంగాణ మేధావుల సమావేశం హరిత కన్వెన్షన్ హాల్ హనుమకొండలో జరిగిన సమావేశంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిల్ పాల్గొని గిరిజన ఉద్యోగుల సంఘాల నాయకులు రిటైర్డ్ అధికారులతో సమావేశం నిర్వహించారు గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవి నాయక అధ్యక్షన ఈ కార్యక్రమంని ఉద్దేశించి నితిన్ నాబిల్ మాట్లాడుతూ గిరిజనులకు గిరిజన కమిషన్ ఏర్పాటు చేసింది బీజేపీ ప్రభుత్వం అని తెలంగాణకు ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసింది ఏడు నవోదయ పాఠశాలలు ఏకలవ్య పాఠశాల సమ్మక్క సారక్క జాతరను జాతీయ పండుగ గుర్తించి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడమని బిట్స్ ముండా జయంతి సందర్భంగా ఆది యోగి యువజన దొర అనేక పథకాలు అమలు చేస్తున్నామని సేవాలాల్ మహారాజ్ ఆశయాలను సాధిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ ఎంపీ గోడం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఏరియాలో 60 శాతం బొగ్గు ఉత్పత్తి

**ఇల్లందు అర్బన్, జూన్ 30, ప్రభాతవార్త:**



ఇల్లందు ఏరియా జియం కార్యాలయంలో ఈ మంగళవారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో జూన్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఇల్లందు ఏరియా జి.యం క్రిష్ణయ్య తెలిపారు. జూన్2026 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.15 లక్షల టన్నులకు గాను 1.30 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 60 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. 1.02 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 0.87, ఇల్లందు ఏరియా లో మొత్తం 1.89 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటయించిన వార్షిక బొగ్గు లక్ష ్యం 7.35 లక్షల టన్నులకు గాను 4.92 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 67 ఉన్నాము. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

# గోధుమవాగు బ్రిడ్జీపై గుంతల మరమ్మత్తులు ముమ్మరం

**- నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యం సరికాదు**

**- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్**

**కొత్తగూడెం టౌన్, జూన్ 30 ప్రభాతవార్త:**



పట్టణపరిధిలోని రామవరం గోధుమవాగు బ్రిడ్జీపై ఏర్పడిన గుంతల మరమ్మత్తులు ముమ్మరంగా సాగుతున్నాయని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. కొత్తగూడెం పరిధిలోని రామవరం గోధుమవాగు బ్రిడ్జీపై గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతోపాటు తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంతో మున్సిపల్ శాఖ ద్వారా మరమ్మత్తు పనులకు ఆదేశించారు. ఈ మేరకు మేయర్ మూడ్ గణేష్ మంగళవారం అక్కడ జరుగుతున్న మరమ్మత్తు పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జీపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి నిత్యం ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నా నేషనల్ హైవే అధికారులు ఘోరంగా నిరక్ష ్యం వహిస్తున్నారని, తమ భాధ్యతను విస్మరించారని అన్నారు. యేండ్ల తరబడి ఈ దుస్థితి నెలకొనడం వల్లే తాము రంగంలోకి దిగాల్సి వచ్చిందని, ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన ఈ మరమ్మతు పనులకు ఆదేశించామని స్పష్టం చేశారు. వాహనదారులకు ఇకపై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేయాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. మేయర్ వెంట కార్పొరేటర్లు కార్పొరేటర్లు బోయిన విజయ్ కుమార్, కూరపాటి సుధాకర్, జి వెంకటేశ్వర్లు, నాయకులు ఎండి యూసుఫ్, ధర్మరాజు, పి సత్యనారాయణాచారి తదితరులు వున్నారు.

# పట్వారిగూడెంలో వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*దమ్మపేట, జూన్ 30 ప్రభాతవార్త:*

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం హైదరాబాద్ నుండి



రైతు భరోసా పథకాన్ని లాంచనంగా ఆరంభించారు. ఈ క్రమంలో పట్వారి గూడెం రైతు వేదికలో జరిగిన లైవ్ స్ట్రీమింగ్ కార్యక్రమనకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరయ్యారు. అశ్వారావుపేట నియోజకవర్గం లో మొత్తం 48,838మంది రైతులకు రైతు భరోసా రూ. 92,77,50,912లు వారి బ్యాంకు ఖాతాల్లో విడతల వారీగా జమ అవుతాయని శాసన సభ్యులు తెలిపారు. ఈ మొత్తాన్ని రైతులు తమ పంట పెట్టుబడికి వాడి వ్యవసాయం లాభసాటి చేసుకోవాలని ఆయన కోరారు. రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ఏ డి ఏ రవికుమార్, మండల వ్యవసాయ అధికారి చంద్ర శేఖర్ రెడ్డి, ఏ ఈ ఓ కేశవ రావు, రైతులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీడీవో సర్పంచ్

*తల్లాడ జూన్ 30: ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్లారం గ్రామంలో జరుగుతున్న సిసి రోడ్ నిర్మాణ పనులను ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు సర్పంచ్ కటి కిరణ్ కుమార్ పరిశీలించారు పనులను నాణ్యతతో చేపట్టి నిర్ణీత గడువులోగా పనులు



పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు రహదారులు గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని రోడ్డు పనులను నాణ్యత ప్రమాణ పాటించాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్కే సిద్ధిక్ మియా అయినాల రామలింగేశ్వరరావు ఎర్ర నరసింహారావు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య హెచ్ఎం జై ఝాన్సీ రాణి..

*తల్లాడ జూన్ 30 :ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుర్నవల్లి ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థిని, ప్రస్తుతం హైదరాబాద్ నాగోల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బండి ఉమ సౌజన్యంతో పాఠశాల విద్యార్థులకు డైరీలు అందజేయడం జరిగింది. చక్కగా చదువుకుని మెరుగైన భవిష్యత్తును సాధించాలని శ్రీమతి బండి ఉమ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుర్నవల్లి సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ మాట్లాడుతూ క్రమశిక్షణతో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు . పదివేల రూపాయల విలువైన డైరీలను బహూకరించిన బండి ఉమను అభినందించారు. బండి గోపి మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందజేయాలి

*అశ్వారావుపేట టౌన్, జూన్ 30 ప్రభాతవార్త:*

రైతులకు సబ్సిడీ ధరలకే విత్తనాలు, ఎరువులు అందజేయాలని, యూరియా పంపిణీలో ఆన్‌లైన్ యాప్ నిబంధనలను తొలగించి పాత పద్ధతిలోనే సరఫరా చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం అశ్వారావుపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం తహసీల్దార్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోకినపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్య, గొంది లక్ష్మణరావు, వాసం బుచ్చిరాజు, భూలక్ష్మి కృ. శీరాములు, రాజు, సత్యం, లక్ష్మడు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మోడీ ప్రభుత్వ చర్యలను వ్యతిరేకించాలి

*దమ్మపేట, జూన్ 30 ప్రభాతవార్త:*

అంగన్వాడి కేంద్రాలను రద్దు చేయడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వ చర్యలను ప్రజలు వ్యతిరేకించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో పిట్టల అర్జున్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా టీచర్లు హెల్పర్లు కృషి ఫలితంగా పోషకాహార లోపం తగ్గిందని,



అక్షరాస్యత పెరిగిందని, రక్తహీనత పోలియో నిర్మూలన సహా మానవ అభివృద్ధి సూచీలో మన దేశం ముందు ఉంచడంలో అంగన్వాడి కేంద్రాల పాత్రను పలు అంతర్జాతీయ సంస్థలు ప్రశంసించాయని అన్నారు. కానీ ఐసిడిఎస్ కు బడ్జెట్లో కోత పెట్టి కేంద్ర ప్రభుత్వం ఆ నిధులను పిఎం శ్రీ పథకానికి దారి మళ్ళించిందని, ఇప్పుడు కొత్తగా ఈ పథకంలో భాగంగా ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఊరికి దూరంగా ఉండటం పలు కారణాల వలన ప్రజలు ఆ పాఠశాలలకు తమ పిల్లలను పంపడం లేదని అన్నారు. పిఎం శ్రీ ని అంగన్వాడి కేంద్రాలకి అప్పగించాలని అంగన్వాడి కేంద్రాలను బలహీనపరిచే పిఎం శ్రీ రద్దయ్యేంతవరకు అంగన్వాడి ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ మురహరి రఘు, సూరమ్మ. జ్యోతి, కృప, శాంతి, కృష్ణవేణి, భద్రమ్మ, శ్రీదేవి, ధనలక్ష్మి కృ, రాజ్యలక్ష్మి కృ, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయంలో అభివ ద్ధి ప్రణాళిక శిక్షణా కార్యక్రమం

*అశ్వారావుపేట అర్బన్, జూన్ 30 ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు మండల స్థాయి జీపీడీపీ గ్రామ పంచాయతీ అభివృద్ధి



ప్రణాళిక) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వాల్మీకి కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామ స్థాయి అవసరాల గుర్తింపు, సమర్థవంతమైన ప్రణాళికల తయారీపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగిందని, వర్షాకాల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించబడిందని తెలియజేయడమైనది ఎంపిడిఓ తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.






# ఆన్ లైన్ మోసం, వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు

*దమ్మపేట రూరల్ జూన్ 30 ప్రభాతవార్త :*



బెట్టింగ్ యాప్ లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని పెట్టుబడి పెట్టి మోసపోయిన సంఘటనపై దమ్మపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. ఎస్సై రాజేష్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మపేట మండలం నాచారం గ్రామానికి చెందిన మిద్దె సత్యనారాయణ వెబ్సైట్ బెట్టింగ్ యాప్ లో రూ :3,50,000/ పెట్టుబడి పెట్టి నష్టపోయాడన్నారు. ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలిస్తే గొడవలు జరుగుతాయని భయంతో మానసిక ఆందోళనకు గురై కుటుంబ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తన ఖర్చులు నిమిత్తం రూ:50,000/ నగదు తీసుకొని ఇంటి నుంచి వెళ్ళిపోయి తిరిగి రాలేదన్నారు. అతని కొడుకు విద్దే మణికంఠేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# విబిజి రాంజ్ పథకంను నిలిపివేయాలి:సిపిఎం

*అశ్వారావుపేట రూరల్, జూన్ 30 ప్రభాతవార్త:*

ఉపాధి కూలీలకు నష్టం చేసే వీబీజీ రాంజీ పథకం అమలు నిలిపివేయాలని, దాని అమలుకు వ్యతిరేకంగా చేపట్టే నిరసనలు విజయ



వంతం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడు మల్లగిరి గంగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పుల్లయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ నియమావళి ప్రకారం కార్యాచరణ చేపట్టాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ సభ్యులకు నిరంతరం రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించడంతో పాటు ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బి చిరంజీవి, సోడెం ప్రసాద్, తగరం నిర్మల, వెంకటేశ్వరరావు, గోవింద తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

*దమ్మపేట, జూన్ 30 ప్రభాతవార్త:*

రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, యూరియా యాప్ ను రద్దు చేయాలని, కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దమ్మపేట తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏఐయూకేఎస్ మంగళవారం నిరసన తెలిపి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ, అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు పండూరి వీరబాబు మాట్లాడుతూ.. ఖరీఫ్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు లభించడం లేదన్నారు. అరకొరగా కురిసిన వర్షానికి విత్తిన విత్తనాలు మొలవక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

## అధికారులు మా రహదారి మార్గాన్ని బాగు చేయరా?

### లింకు రహదారికి మోక్షం లేదా!

*కారేపల్లి జూన్ 30 ప్రభాతవార్త*

గ్రామాల మధ్య లింకు రహదారులు అధ్వానంగా మారిన ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నేడు ఒకటిన్నర కిలోమీటర్ల రహదారి మార్గం గుంటలమయమై వాహనదారులు రైతులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనం ఇది మా రహదారి మార్గాన్ని బాగు చేయరా అని బాధిత గ్రామాల ప్రజలు తమ గోడు పట్టించుకోరా అని



ప్రశ్నిస్తున్న తీరు ఇది! దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీ పరిధిలో గల గాజుల తండా గ్రామం నుండి ఉసిరికాయలపల్లి సీతారాంపురం బీటీ రహదారి మార్గం వరకు ఒకటిన్నర కిలోమీటర్ల మట్టి లింకు రహదారి మార్గం కలదు ప్రతినిత్యం ఈ రహదారి మార్గం ద్వారా రైతులు తమ పొలాలకు వెళ్లడంతోపాటు ఏజెన్సీ గ్రామాలకు వెళ్లేందుకు తక్కువ సమయం తీసుకుంటుంది అయితే ఈ రహదారి మార్గానికి ఎలాంటి మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రస్తుతం లోతైన గుంటలు పడి ప్రయాణించడానికి వీలు లేకుండా ఉంది ఈ మార్గంలో రహదారి చుట్టూ తుమ్మ చెట్లు కొమ్మలు అల్లుకొని ప్రమాదకరంగా మారింది ఈ మార్గంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం లేదు పలుమార్లు ఈ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేలు ఎంపీలకు వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని స్థానికులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు మా రహదారి మార్గాన్ని బీటీ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

### దోమల నివారణకు చర్యలుగాదెపాడు సర్పంచ్

*కారేపల్లి జూన్ 30 ప్రభాతవార్త*

వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడకుండా పంచాయితీలో పరా ప్రధాన రహదారి మార్గాల మరమ్మత్తులతోపాటు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సాధించామని గాదెపాడు గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోమంగళవారం గాదెపాడు చర్లపల్లి, ఒడ్డుగూడెం ప్రాంతాల్లో చెత్త, మురుగు నీటిని తొలగించి బ్లీచింగ్ చల్లారు..ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గాదెపాడు గ్రామంలో ప్రధాన రహదారి మార్గాలపై వరద నీరు నిలిచిపోకుండా కాలువలు త్రవ్వించినట్టు తెలిపారు. గ్రామస్తులు ఇళ్లలో మీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది చేస్తున్న పనులకు ప్రజల సహకారం ఉండాలన్నారు. వర్షాకాలం వచ్చిందంటే రహదారుల ప్రక్కన వరదనీరు ఆగిపోవడంతో ఇబ్బందికరంగా మారేది అన్నారు. వరద నీరు తొలగించడమే కాకుండా మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు అంతర్ రహదారులకు సీసీ నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. వార్డుల వారీగా సమస్యలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక కు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుమార్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి

### రైతు వేదికలో వర్చువల్ కార్యక్రమాన్ని వీక్షించిన ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్, సూడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

*వైరా టౌన్ జూన్ 30 (ప్రభాతవార్త)*

రాష్ట్ర రైతాంగ సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను విడుదల చేశారు.ఈ సందర్భంగా వైరా



మండలంలోని సోమవరం క్లస్టర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సూడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రైతులతో కలిసి ముఖ్యమంత్రి నిర్వహించిన వర్చువల్ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు అవసరమైన ప్రతి సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాలంలో పశువులు, గొర్రెలు, మేకల ఆరోగ్య పరిరక్షణపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి

### రైతుల అప్రమత్తతే పశుసంపదకు రక్షణ టీకాలు వేయించడం ద్వారా వర్షాకాలం వ్యాధులు నివారణ

### కామేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు

*కామేపల్లి, జూన్ 30 ప్రభాతవార్త:*

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని కామేపల్లి మండల పశువైద్య అధికారి డాక్టర్ జి.నాగులు మంగళవారం కోరారు.ఈ కాలంలో అంటువ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉన్నందున నిర్లక్ష్యం చేస్తే పశువులు మృత్యువాత పడే ప్రమాదం ఉందన్నారు.ఆవులు, గేదెలలో గొంతు వాపు,జబ్బ వాపు,ముద్ద చర్మ వ్యాధి నివారణకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని, అదే విధంగా మేకలు, గొర్రెలలో చీటుక వ్యాధి నివారణకు సకాలంలో టీకాలు వేయించడం అత్యంత అవసరం అని పేర్కొన్నారు.అధిక వర్షాల సమయంలో దూడలు, మేక పిల్లలు, గొర్రె పిల్లలు తడవకుండా పొడి, పరిశుభ్రమైన ప్రదేశంలో ఉంచాలని,తడిసిపోవడం వల్ల శ్వాస సంబంధిత వ్యాధులు, ముఖ్యంగా న్యుమోనియా వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని తెలిపారు.భారీ వర్షాలు, ఈ దురుగాలుల కారణంగా విద్యుత్ తీగలు తెగిపడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని,పశువులను తెగిపోయిన విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాల సమీపానికి వెళ్లనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వర్షాకాలంలో పశువులు, మేకలు లేదా గొర్రెల లో జ్వరం, మేత తినకపోవడం, శ్వాస తీ సుకోవడంలో ఇబ్బంది, నోటి నుండి లాలాజలం కారడం, విరేచనాలు, చర్మంపై గడ్డలు లేదా ఇతర అసాధారణ లక్షణాలు కనిపించిన వెంటనే ఆలస్యం చేయకుండా సమీప పశువైద్యశాలను లేదా కామేపల్లి మండల పశువైద్య అధికారిని సంప్రదించి తగిన చికిత్స పొందాలని కోరారు రైతుల అప్రమత్తతే పశుసంపదకు రక్షణ,సకాలంలో టీకాలు వేయించడం, పరిశుభ్రత పాటించడం,వైద్యుల సూచన లు అనుసరించడం ద్వారా వర్షాకాల వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చు అని డాక్టర్ నాగులు తెలిపారు.







## మూల పోచారం గ్రామంలో చుంచు స్వాతి మృతి

### మృతి పట్ల వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్తు బాలాజీ నివాళి.

*ఏన్కూరు, జూన్ 30, ప్రభాత వార్త :;;*

చుంచు స్వాతి మృతి పట్ల..బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్తు బాలాజీ సంతాపం వ్యక్తం చేస్తూ నివాళి అర్పించారు.మండల పరిధిలోని మూలపోచారం గ్రామానికి చెందిన చుంచు



స్వాతి అకాల మరణం తో మృతి చెందారు.స్వాతి మృతదేహాన్ని..బాదావత్తు బాలాజీ సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.చుంచు స్వాతి అకాల మరణం బాధాకరమని..మృతురాలి ఆత్మకు శాంతి చేకూర్చాలని..ఆమె కుటుంబ సభ్యులకు ఈ వి షాదాన్ని తట్టుకునే మనోధైర్యం ప్రసాదించాలని బాదావత్తు బాలాజీ భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో తిమ్మారావుపేట గ్రామ సర్పంచ్ గుగులోతు సుమలత,మహేష్,మండల సీనియర్ నాయకులు యండ్రాతి మోహన్ రావు,భూక్యా బాలాజీ,కన్నెబోయిన వెంకటేశ్వర్లు,మాజీ ఉపసర్పంచ్ చల్లా కోటేశ్వరరావు,రాంమూర్తి,మధు,బీఎన్ లాల్,గోపాల్, శేఖర్,సాయిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా గ్రంథాలయాన్ని పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబు

*వైరా టౌన్ జూన్ 30 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలోని వైరా శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గ్రంథాలయ భవనం నిర్మాణంతో పాటు వైరా ప్రాంత విద్యార్థులు, యువత, పాఠకులకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన గ్రంథాలయ సేవలు అందుబాటులో కి తీసుకువస్తామని తెలిపారు. పాఠకుల అభిరుచులకు అనుగుణంగా వారు కోరిన పుస్తకాలను కొనుగోలు చేసి గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా పోటీ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలు, సాహిత్యం, విజ్ఞాన శాస్త్రం, సమకాలీన అంశాలకు సంబంధించిన నూతన పుస్తకాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అలాగే గ్రంథాలయ అభివృద్ధికి సంబంధించి భవన మరమ్మత్తులు చేపట్టడం, వాష్‌రూమ్‌లకు కొత్త తలుపులు అమర్చడం, విద్యుత్ లైటింగ్ పనులు చేపట్టడం, నూతన గ్రంథాలయ నేమ్‌బోర్డు ఏర్పాటు చేయడం వంటి మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వైరా శాఖ గ్రంథాలయాన్ని ఆదర్శవంతమైన గ్రంథాలయంగా తీర్చిదిద్ది, విద్యార్థులు, యువతకు మెరుగైన అధ్యయన వాతావరణాన్ని కల్పించేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.వైరా గ్రంథాలయానికి నూతన భవనం ఏర్పాటుకు 80 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కాప మురళీకృష్ణ,శీలం వెంకట నర్సిరెడ్డి, పమ్మీ అశోక్, గ్రంథాలయం ఇంచార్జ్ రోహిత్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మల కృషి ఫలితంగా పామాయిల్ ఫ్యాక్టరీకి రోడ్డు..

**- విశాలమైన నాలుగు లైన్ల రోడ్డుకి 7.4 కోట్లు మంజూరు...**



**సత్తుపల్లి జూన్ 30 ప్రభాతవార్త :** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీకి రైతులు పండించిన పామాయిల్ గెలలు వాహనాలు ద్వారా తీసుకెళ్లడానికి రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలితంగా రహదారి మంజూరు చేశారు. మర్లపాడు టు తిరువూరు వైపు వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి నుంచి ఫ్యాక్టరీ వరకు 1.2 కిలోమీటర్ల పొడవు 60 అడుగుల వెడల్పుతో నాలుగు లైన్లుతో నిర్మించడానికి కావలసిన రూ 7.4 కోట్ల రూపాయలు నిధులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో మంజూరయ్యాయి. పామాయిల్ ఫ్యాక్టరీ కెళ్లటానికి విశాలమైన రహదారి నిర్మించడానికి రైతుల పొలాల నుంచి వెళుతుండటంతో ఆరుగురు రైతుల సంబంధించి ఐదున్నర ఎకరాలు భూమిని ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేసి తీసుకోవటం జరిగింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈనెల 26వ తారీఖున పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో పరిశీలించి ఈ రోడ్డు నిర్మాణం విషయం గురించి కొద్దిపాటి సమస్య ఉన్నప్పటికీ వాటి సమస్యను రైతుతో మాట్లాడే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు మంత్రి ఆదేశించారు. అట్టి సమస్యను ఆయా శాఖల అధికారులు రైతు తో సంప్రదించి పరిష్కరించి రోడ్డు నిర్మాణానికి క్లియర్ చేశారు. ఫ్యాక్టరీ నిర్మాణాలు 80 శాతం పూర్తిచేసుకొని మిగతా 20 పనులు ఈ రెండు నెలలో పూర్తిచేసి ఆగస్టు 15 కి రైతులకు అందుబాటులోకి తీసుకురాటానికి ఆయిల్ ఫెడ్ రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఫ్యాక్టరీ ఇన్చార్జి పవన్ కుమార్ లు పనులు వేగవంతంగా సంబంధింత ఏజెన్సీ ద్వారాచేయిస్తున్నారు. ఫ్యాక్టరీ పూర్తిస్థాయిలో రైతులకు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రతి సీజనకు రైతుల నుండి పామాయిల్ గెలలు ప్రతిరోజు 150 నుండి 200 ట్రాక్టర్ల,వాహనాల వరకు ఈ రహదారి గుండా రానున్నాయని, అదే అన్ సీజన్ లో అయితే 50 నుండి 100 వాహనాలు వరకు రానున్నాయని ఆయిల్ ఫెడ్ అధికారులు తెలిపారు. నాలుగు లైన్లు గల ఈ రహదారి ఒకవైపు రెండు వాహనాలు మరోవైపు రెండు వాహనాలు రాకపోకలకు వీలుగా విశాలంగా ఉండటానికి నిర్మిస్తున్నారు. ఈ రోడ్డుకి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తి కావడంతో త్వరలో ఈ రోడ్డుకి బీటీపనులుప్రారంభించడానికి సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు సిద్ధం చేస్తున్నారు.




## అభివృద్ధి పనులు పరిశీలించిన చైర్పర్సన్, కమిషనర్

**సత్తుపల్లి జూన్ 30 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మున్సిపాలిటీ లోని రాజీవ్ నగర్, తుమ్మూరురామారావు వీధి, కృషి బైపాస్ రోడ్డు, శ్రీనివాస టాకీస్ రోడ్లలో7 ,19, 20, 23 ,వార్డులలో జరుగుతున్న సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాషా, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, లు పరిశీలించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా పనులు నాణ్యత ప్రమాణాలతో, వేగవంతంగా చేసి నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీని చైర్పర్సన్ కమిషనర్ లు ఆదేశించారు. మున్సిపాలిటీలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ( టి,యు,ఎఫ్, ఐ,డి, సి,) నగరాభివృద్ధి నిధులు, రూ22 కోట్ల రూపాయల నిధులతో మున్సిపాలిటీలోని 23 వార్డులలో సైడ్ డ్రైన్లు, సిసి రోడ్లు నిర్మాణాలుజరుగుతున్నాయి. అన్ని వార్డులలో ప్రారంభమైన ఈ పనులు వర్షాకాలం రాకముందేపూర్తి అయ్యే విధంగా మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్ పాషా పాలకవర్గం, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, ఏ ఈ సురేష్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవి శ్రీను, ఐరువాడ అవర్ణ నాగభూషణం, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, రామారావు, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బేతుపల్లి గ్రామం రీసర్వే....

**- ఐదు సర్వే టీములతో నడుస్తున్న ప్రక్రియ...**

**- 15 వేల ఎకరాలు రీ సర్వేకి ప్రణాళిక...**

**సత్తుపల్లి జూన్ 30 ప్రభాతవార్త :**

దీర్ఘకాలంగారైతులు ఇబ్బంది పడుతున్న భూ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇటీవల జరిగిన ప్రజా దర్బార్లో మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన రైతులు దరఖాస్తుల రూపేనా ఇవ్వటం జరిగింది. బేతుపల్లి రెవిన్యూ పరిధిలోని రైతులకు భూములుండి సాగు చేసుకుంటున్న వారికి పాస్ పుస్తకాలు లేక ప్రభుత్వ పథకాలందకా పలు సమస్యలతో, సంవత్సరాల తరబడి నానా అవస్థ లుపడుతున్నారు. భూములులేని వారికి పాస్ పుస్తకాలు ఉండటంవల్ల వారు అన్ని రకాలుగా ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందుతున్నారు. అసలైన రైతులు భూములు సాగు చేసుకుంటున్నా వారికి తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఎన్నో సంవత్సరాల నుంచి అసలైన రైతులులబోదిబోమంటున్నారు. రైతులు బాధలు అర్థం చేసుకున్న రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి స్పందించి జిల్లా కలెక్టర్ దివాస్ టీఎస్ కు బేతుపల్లి రెవిన్యూ మొత్తాన్ని రీసర్వే చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బేతుపల్లి రెవిన్యూలో యుద్ధ ప్రాతిపదికన జిల్లా నుంచి ఐదు రెవిన్యూ సర్వే టీం లను గ్రామానికి పంపించి రీ సర్వే ప్రారంభించారు.

**- 15 వేల ఎకరాలు రిసర్వే....**

రెవిన్యూ మంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాస్ టీఎస్ ఆదేశాల మేరకు బేతుపల్లి గ్రామం రీ సర్వేలో 15 వేల ఎకరాల మేరా రీసర్వే చేయడానికి డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వే నాగభూషణం ఆధ్వర్యంలో ఐదు టీములు యుద్ధ ప్రాతిపదికన గత నాలుగు రోజుల నుంచి బేతుపల్లిలోరీ సర్వే ముమ్మరం చేశారు. ప్రతి టీంకు ముగ్గురు లేదా ఇద్దరు చొప్పున సర్వేర్లు ఉండి గ్రామంలోని ప్రభుత్వ భూములు సరిహద్దులను ఈ టీం సర్వేయర్లు హద్దులు గుర్తిస్తున్నారు. ఈలాంటి సర్వే 1936 సంవత్సరంలో జరిగిన సర్వే మరల దాదాపు 100 సంవత్సరాలు తర్వాత తిరిగి జరుగుతుండటం విశేషం. మంగళవారం బేతపల్లి గ్రామంలో సర్వేర్ నాగు బృందం గృహాలమధ్య చేస్తున్న సర్వేనుసర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) పరిశీలించారు. తాసిల్దార్ పున్నం సత్యనారాయణ ఆధ్వర్యంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వే నాగభూషణం పర్యవేక్షణలోఐదు టీములు గల బృందం లో సర్వేర్లు నాగరాజు, కృష్ణమూర్తి, తిరుపతయ్య, నాగు, అరుణ, జయంతు ,ఈశ్వర్, ధర్మరాజు, ఉమా మహేష్, ప్రసాద్ రెడ్డి లు ప్రభుత్వ భూములు సరిహద్దులు గుర్తించడంలోనిమగ్నమయ్యారు.



## జేవిఆర్ఓసి లో పదవి విరమణ పొందిన హెడ్ ఓవర్ మాన్ నాగేశ్వరరావు...

**- సన్మానించిన ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, పిట్ సెక్రటరీ సీతారామరాజు....**

**సత్తుపల్లిజూన్ 30 ప్రభాతవార్త:**



సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధి లోని జేవిఆర్ ఓసిలో సుదీర్ఘకాలం సర్వీస్ పూర్తి చేసుకొని పదవి విరమణ పొందుతున్న హెడ్ఓవర్ మాన్ నాగేశ్వరరావును ఐఎన్ టి యుసి ఫిట్ సెక్రెటరీ సీతారామరాజు ఆధ్వర్యంలో ఐఎన్ టి యూసీ ఏరియా ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు వారి బృందం మంగళవారం ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ వారి కుటుంబం అలాగే వారి పిల్లలు అంతా కూడా మంచి ఉన్నత స్థానంలో స్థిరపడ్డా రణివారు సింగరేణిలో ఒక నిబద్ధత కలిగి నఉద్యోగిగా నాగేశ్వరరావుమంచి పేరు ప్రత్యేకతలు తెచ్చుకున్నరణి అన్నారు. పని విషయంలో కానీ తన వ్యక్తిగత విషయంలో గాని ఎటువంటి రిమార్క్ లేకుండా కార్మికులు, అధికారుల మన్నన పొందుతూ చాలా సంతోషంగా పదవి విరమణ పొందుతున్నందుకు వారి శేష జీవితం ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని వారిని వారి కుటుంబ సభ్యుల ను ఆ భగవంతుడు ఎళ్ళవేలల తోడు ఉండి కాపాడాలి అని కోటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమం లో జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతికుమార్, బ్రాంచ్ సెక్రెటరీలు నాగ ప్రకాష్, మురళీ కృష్ణ, జాయింట్ సెక్రెటరీ జగదీష్, పొట్టి కిరణ్, అశోక్, ప్రసన్న, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీధర్, సురేష్,రమేష్, గాలి వెంకటేష్,రఫీ,జనగాం శ్రీనివాస్, వి.శ్రీనివాస్, రాము, మోహనరావు, రాజేందర్, శ్రీధర్,( శ్రీకాంత్, సతీష్, అశోక్, గౌస్, సందీప్, లింగమూర్తి, రషీద్, నాయకులు కార్యకర్తలు, డివిఎర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత నితిన్ నవీన్ కు మాజీ పిఎం విగ్రహ బహూకరణ చేసిన నంబూరు...

**సత్తుపల్లి జూన్ 30 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగరంలో జరుగుతున్నబీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్కు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహం ను బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరు రామలింగేశ్వర రావుమంగళవారంబహుకరణ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ కు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు నంబూరి రామలింగేశ్వరరావు, డాక్టర్ వాకధాని పుల్లారావు యాదవ్ కలిసి భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అటల్ బిహారీ వాజ్పేయి భారత రాజకీయ చరిత్రలో దూరదృష్టి కలిగిన మహానేతగా నిలిచారని పేర్కొన్నారు. దేశాభివృద్ధి, సుపరిపాలన, జాతీయ సమైక్యత, మౌలిక వసతుల అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజకీయాల్లో విలువలు, ప్రజాస్వామ్య సంప్రదాయాలు, దేశభక్తికి ఆయన ఒక ఆదర్శమని రామలింగేశ్వర రావు, పుల్లారావులుఅన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడం, బూత్ స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం, ప్రజా సమస్యలపై సమర్థవంతంగా పోరాటం చేయడం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, జిల్లా ఇంచార్జ్ బద్దం మహిపాల్ రెడ్డి, పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం....

**సత్తుపల్లి జూన్ 30 ప్రభాతవార్త:**

సత్తుపల్లి జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ నందు 202627 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమైనవని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ దా చీపు పూర్ణచంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఓపెన్ యూనివర్సిటీలో చేరదలచిన విద్యార్థులు ఇంటర్ ఐటిఐ ఓపెన్ ఇంటర్ పాలిటెక్నిక్ డిప్లమా లో ఉత్తీర్ణులైన వారు అర్హులని ఆయన అన్నారు. ఎస్సి కోయ, చెంచు, గోండు, దివ్యాంగులు ట్రాన్స్ జెండర్లకు, యూనివర్సిటీ ఉచిత డిగ్రీ విద్యను అందజేయనున్నట్లు తెలిపారు. డిగ్రీ ద్వితీయ తృతీయ సంవత్సర చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజును ఆగస్టు 7వ తేదీలోపు చెల్లించాలని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 9491881910, 8187837058 ,నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# కంటైనర్‌లో ‘సీక్రెట్ చాంబర్’...

**ఈగల్ ఫోర్స్ దెబ్బకు మాఫియా గుట్టు బట్టబయలు!**
**రూ.2.62 కోట్ల గంజాయి స్వాధీనం...**
**అంతర్రాష్ట్ర స్మగ్లింగ్‌కు భారీ దెబ్బ**
**ఒడిశా అడవుల నుంచి ఉత్తరప్రదేశ్ వరకు పక్కా స్కెచ్ ఛేదన**
**ఐటిసి వెస్ట్ గేట్ వద్ద సినిమా తరహా ఆపరేషన్**
**ఎస్కార్ట్ బైక్... కోడ్ సిగ్నల్స్... చివరికి పోలీసుల వలలోనే!**
**గత వరుస పట్టివేతలతో గంజాయి ముఠాల్లో పెరిగిన వణుకు**
**ముగ్గురు అరెస్ట్... అసలు సూత్రధారుల కోసం వేట**



బూర్గంపహాడ్, ప్రభాతవార్త

మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో స్మగ్లర్లు రోజురోజుకూ కొత్త ఎత్తుగడలు అవలంబిస్తున్నా... వాటికి మించిన వ్యూహాలతో పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. కంటైనర్ లారీలో ప్రత్యేకంగా రహస్య గది నిర్మించి, కోట్ల రూపాయల గంజాయిని దేశం దాటించే ప్రయత్నాన్ని ఈగల్ ఫోర్స్ తెలంగాణ శివిదిది ఖమ్మం బృందం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులతో కలిసి మంగళవారం భగ్నం చేసింది. రూ.2.62 కోట్ల విలువైన 525 కిలోల గంజాయి స్వాధీనం కావడం జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.

**సినిమా తరహాలో నిఘా...**

చివరికి చిక్కిన కంటైనర్‌కొన్ని రోజులుగా అనుమానాస్పద వాహనాల కదలికలపై సాంకేతిక నిఘా కొనసాగించిన ఈగల్ ఫోర్స్‌కు కీలక సమాచారం అందింది. దాంతో సారపాకలోని ıగిది వెస్ట్ గేట్ వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అనుకున్న సమయానికే కంటైనర్ లారీ, దానికి ముందు ఎస్కార్ట్‌గా వెళ్తున్న పల్సర్ బైక్ అక్కడికి చేరుకోగానే పోలీసులు మెరుపువేగంతో చుట్టుముట్టారు. మొదట సాధారణ తనిఖీలో ఏమీలేకపోయినా, అనుమానం రావడంతో వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించగా ప్రత్యేకంగా తయారు చేసిన రహస్య గది బయటపడింది. అందులో భారీగా గంజాయి సంచులు కనిపించడంతో అధికారులు సైతం ఆశ్చర్యానికి గురయ్యారు. రాష్ట్రాన్ని కేవలం ట్రాన్సిట్ కారిడార్‌గా వినియోగిస్తూ భారీ లాభాలు ఆర్జించే ప్రయత్నం చేస్తున్న నెట్‌వర్క్‌ను ఛేదించడంలో ఈ ఆపరేషన్ కీలక మలుపుగా భావిస్తున్నారు. రహస్య గది... అత్యంత పక్కా ప్రణాళికకంటైనర్‌ను బయటకు చూస్తే సాధారణ సరుకు వాహనంలా కనిపించేలా తయారు చేశారు. లోపల ఇనుప షీట్లతో అదనపు విభాగం నిర్మించి, దానిలో గంజాయి సంచులు దాచారు. బయట నుంచి చూస్తే అది అసలు కనిపించకుండా ఉండేలా డిజైన్ చేయడం ద్వారా చెక్‌పోస్టులను దాటేయాలన్న ముఠా వ్యూహం అమలు చేసినట్లు అధికారులు గుర్తించారు. బైక్ ఎస్కార్ట్... ముందస్తు హెచ్చరికల కోసం? కంటైనర్‌కు ముందు పల్సర్ బైక్‌ను ఎస్కార్ట్‌గా పంపడం వెనుక కూడా ముఠా వ్యూ హం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

మార్గమధ్యంలో పోలీసు తనిఖీలు, చెక్‌పోస్టుల సమాచారాన్ని డ్రైవర్‌కు చేరవే యడం, అవసరమైతే మార్గం మార్చడం వంటి బాధ్యతలను ఎస్కార్ట్ బృం దం నిర్వహిం చే అవ కాశం ఉందని విచారణలో తేలుతోంది.

ముగ్గురు అరెస్ట్... అసలు సూత్రధారులపై ఫోకస్ఈ కేసులో ముగ్గురు నిందితులతో పాటు చట్టంతో ఘర్షణపడిన ఒక బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే గంజాయి కొనుగోలు, నిల్వ, రవాణా, గమ్యస్థాన పంపిణీ వెనుక ఉన్న అసలు నిర్వాహకులపై దర్యాప్తు ముమ్మరం చేశారు. ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మధ్య విస్తరించిన అంతర్రాష్ట్ర ముఠా పాత్రపై ప్రత్యేక దృష్టి సారించారు. వరుస దాడులతో గంజాయి ముఠాల్లో వణుకుఇటీవలి నెలలుగా తెలంగాణలో ఈగల్ ఫోర్స్ వరుసగా చేపడుతున్న మెరుపు దాడుల్లో వందల కిలోల గంజాయి పట్టుబడుతోంది. ముఖ్యంగా భద్రాద్రి, ఖమ్మం, ములుగు జిల్లాల మీదుగా సాగే అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టడంతో ముఠాలకు భారీ దెబ్బలు తగులుతున్నాయి. గతంలో కూడా మార్పులు చేసిన కార్లు, లారీలు, ఇతర వాహనాల్లో దాచిన గంజాయి ని స్వాధీనం చేసుకున్న సంఘటనలు చోటుచేసు కున్నాయి. ఇప్పుడు కంటైనర్ లో ప్రత్యేక రహస్య గది ఏర్పాటు చేసి రవాణా చేయడం ముఠాల కొత్త ఎత్తుగడగా పోలీసులు గుర్తిస్తున్నారు.

సాంకేతిక నిఘాతో ఉక్కుపాదంఈ సందర్భంగా ఈగల్ ఫోర్స్ అధికారులు స్పష్టం చేసిన సందేశం ఒక్కటే... “మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై రాజీ ఉండదు.“ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్, క్షేత్రస్థాయి సమాచారంతో 24 గంటలూ నిఘా కొనసాగుతోందని, రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చే వరకు ప్రత్యేక ఆపరేషన్లు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# జూలై 1 - జాతీయ వైద్యుల దినోత్సవం ప్రత్యేకం

## మానవత్వమే మతంగా... వైద్య సేవే జీవిత ధ్యేయంగా డాక్టర్ అనంత వెంకట గిరిసింహారావు

ఖమ్మం వైద్య విభాగం,జూన్ 30(ప్రభాతవార్త)

వైద్యం కేవలం ఒక వృత్తి కాదు... అది మానవత్వానికి ప్రతిరూపం. రోగి బాధను తన బాధగా భావించి, సేవనే పరమావధిగా ఎంచుకున్న వైద్యులే సమాజానికి నిజమైన ఆస్తులు. అలాంటి సేవామూర్తుల్లో ఒకరు డాక్టర్ అనంత వెంకట గిరిసింహారావు.

కరీంనగర్ సమీపంలోని ఓ చిన్న గ్రామంలో జన్మించిన ఆయనకు తల్లిదండ్రులు హరికిషన్ రావు, భారతీదేవి అందించిన విలువలు, సంస్కారం జీవితానికి పునాదులయ్యాయి. కాకతీయ మెడికల్ కళాశాల, వరంగల్‌లో వైద్య విద్యాభ్యాసం పూర్తి చేసిన అనంతరం ప్రజారవాణా సంస్థలో వైద్యాధికారిగా ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో మూడు దశాబ్దాలుగా నిస్వార్థ వైద్య సేవలు అందిస్తున్నారు.

వైద్యుడిగానే కాదు... రచయితగా, సామాజిక సేవకుడిగా, చైతన్యదూతగా రోగాలకు మందులు ఇవ్వడమే కాదు, సమాజానికి ఆరోగ్య అవగాహన కల్పించడమే నిజమైన వైద్యం అనే నమ్మకంతో డాక్టర్ గిరిసింహారావు అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రచనలు, కవిత్వం, వైద్య వ్యాసాలు, ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని [illegible] ప్రత్యేకించి దీపం (మధుమేహ అవగాహన, సాధికారత, నివారణ మరియు నిర్వహణ) కార్యక్రమం ద్వారా మధుమేహ నియంత్రణపై వేలాది మందికి అవగాహన కల్పించడం ఆయన సేవాభావానికి నిదర్శనం.

**సేవలో సంతృప్తి... మానవత్వంలో మహోన్నతత్వం**



**“రోగుల ప్రేమే నిజమైన పురస్కారం అని నమ్మే వైద్య యోగి**

వైద్య వృత్తిలో ఎన్నో మరపురాని అనుభవాలు ఆయన జీవితాన్ని మరింత సార్థకం చేశాయి. షుగర్‌తో బాధపడుతున్న ఓ గర్భిణికి తొమ్మిది నెలలపాటు ప్రత్యేక వైద్యం అందించి ఆరోగ్యవంతమైన శిశువు జన్మించడానికి కారణమయ్యారు. కృతజ్ఞతగా ఆ దంపతులు తమ కుమారుడికి డాక్టర్ గారి కలంపేరు “ఋషి“ని నామకరణం చేయడం వైద్య సేవకు దక్కిన అత్యున్నత గౌరవంగా నిలిచింది.

తన పుట్టినరోజు వేడుకలను వ్యక్తిగత సంబరాలుగా కాకుండా, ఋషి ఫౌండేషన్ ద్వారా వందలాది మందికి ఉచిత వైద్యం, మందులు అందించే సేవా దినాలుగా మార్చడం ఆయన మానవీయతకు నిదర్శనం. ప్రజారవాణా సంస్థలో చేసిన చిన్న సహాయానికే కృతజ్ఞతగా అనేక మంది డ్రైవర్లు తమ ఇళ్లలో ఆయన చిత్రపటాన్ని ప్రతిష్ఠించుకోవడం, ప్రజల హృదయాల్లో ఆయన సంపాదించుకున్న స్థానాన్ని తెలియజేస్తుంది.

మేడారం మహాజాతరలో 16 సార్లు, భద్రాచలం శ్రీరామనవమి ఉత్సవాల్లో 30 సార్లు ప్రత్యేక వైద్యాధికారిగా సేవలు అందించడం ఆయన సేవా చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయాలు.

**తరాలకు స్ఫూర్తి... కుటుంబానికి గర్వకారణం**

స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, భూదాన్ యజ్ఞ నిర్వాహకుడు, స్వర్గీయ నరసింహారావు మనవడిగా జన్మించిన డాక్టర్ అనంతకు దేశభక్తి, సమాజసేవ రక్తంలోనే ప్రవహిస్తున్నాయి. వైద్య విద్యను అభ్యసించాలనే స్ఫూర్తిని తన తండ్రి హరికిషన్ రావు నుంచి పొందిన ఆయన, ఆ ఆదర్శాలను జీవితాంతం ఆచరిస్తూ వస్తున్నారు. అంతకంటే గొప్ప ఆనందం ఆయనకు తన కుమార్తె త్రిభువన భార్గవి వైద్య విద్యలో ప్రవేశించడం. కోవిడ్ మహమ్మారి సమయంలో ఇంట్లో ఉండకుండా ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తిస్తూ కరోనా రోగులకు సేవలు అందించడం, వ్యాక్సినేషన్ కార్యక్రమాలను విజయవంతం చేయడం, ప్రభుత్వ ప్రశంసాపత్రాలు అందుకోవడం తండ్రిగా ఆయనకు ఎనలేని గర్వకారణం. భార్య వరలక్ష్మి ్మ, తమ్ముళ్ల శేషగిరిరావు, శ్రీగిరిరావుల సహకారంతో కుటుంబ విలువలను, సేవా దృక్పథాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. డాక్టర్ అనంత వెంకట గిరిసింహారావు కేవలం ఒక వైద్యుడు మాత్రమే కాదు... సమాజానికి మార్గదర్శి, మానవత్వానికి ప్రతీక, భవిష్యత్తు తరాలకు ఆదర్శం.

ఆయన కవితలో చెప్పినట్లుగా...

“నేను చూశాను జీవిత ముద్దని నగ్నంగా... దగ్గరగా... తల్లిగర్భంలోంచి బయటపడ్డ నేను విన్నాను ఘోషించే హృదయం సద్దుని స్పష్టంగా... బిగ్గరగా...“ అదే జీవన సత్యాన్ని, అదే మానవత్వాన్ని తన వైద్య సేవల ద్వారా ప్రతిరోజూ ఆచరిస్తూ, సమాజ హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన సేవామూర్తి డాక్టర్ అనంత వెంకట గిరిసింహారావు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుతం రోడ్డు రవాణా శాఖ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆయనకు సమాజం హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తోంది.











# మొక్కజొన్న బిల్లులను వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలి

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్

*నేలకొండపల్లి, జూన్ 30 ప్రభాతవార్త:*

ప్రభుత్వం రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన మొక్కజొన్న పంట నిమిత్తం పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం నేలకొండపల్లి లోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ నందు జరిగిన తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ కమిటీ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల వద్ద నుండి మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి నెలలు గడుస్తున్న ప్రభుత్వం



సంబంధిత బిల్లులను నేటికీ చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుత వానాకాలం పంట పెట్టుబడులకు చేతిలో డబ్బులు లేక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. మరో వైపు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా డబ్బులను కూడా సకాలంలో ఇవ్వకపోవడంతో పెట్టుబడుల నిమిత్తం రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి గత్యంతరం లేక అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఎరువుల పంపిణీలో భాగంగా ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్లైన్ యాప్ ను తక్షణమే రద్దు చేసి మునుపటిలాగే రైతులకు నేరుగా అందించాలన్నారు. యాప్ పద్ధతి వల్ల సాంకేతిక లోపాలతో పాటు భూమి కలిగిన సొంత రైతులు సుదూర ప్రాంతాలలో ఉండటం వల్ల యూరియా కోసం కౌలు రైతులు, భూమి కలిగిన రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను తక్షణమే తగ్గించాలని, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని ఎడల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడు బిక్కసాని గంగాధర్, జిల్లా నాయకులు మల్లెల సన్మంతరావు, రచ్చ నరసింహారావు, ఇంటూరి అశోక్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఎడవల్లి రమణారెడ్డి, ఎడ్ల తిరుపతిరావు, గుడవర్తి వెంకటేశ్వర్లు, తోట పెద్ద వెంకటరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, కొప్పులు ఉపేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి

## దోమల నివారణకు విస్తృత చర్యలుజైత్రం తండా సర్పంచ్

*కారేపల్లి జూన్ 30 ప్రభాతవార్త*

గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సాధించామని జైత్రం తండా గ్రామ సర్పంచ్ మూడు జయంతి వీరభద్రం అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ప్రధాన రహదారి మార్గం ప్రక్కన నిల్వ ఉన్న వరద నీరు తొలగించారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే రహదారుల ప్రక్కన వరదనీరు ఆగిపోవడంతో ఇబ్బందికరంగా మారేది అన్నారు. వరద నీరు తొలగించడమే కాకుండా మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు అంతర్ రహదారులకు సీసీ నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. వార్డుల వారీగా సమస్యలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక కు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని మరింత పెంచాలి.

## ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల సందర్శన.

## పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం.

## రాష్ట్ర విద్యాశాఖ సోషల్ ఆడిటర్ చైతన్య కుమార్.

*ఏన్కూరు, జూన్ 30, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని మరింత పెంచాలని..రాష్ట్ర విద్యాశాఖ సోషల్ ఆడిటర్ చైతన్య కుమార్ అన్నారు.మండల కేంద్రమైన ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు.పాఠ శాలలో ని వసతులు..వంటగది..తరగతి గదులు..త్రాగునీటి తదితర సమస్యలపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయు డు లక్ష్మ్మను ఆయన అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ప్రగతి..బోధనా



పద్ధతులను మెరుగుపరచడం ద్వారా ప్ర భుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను ఎలా పెంపొందించవచ్చో చర్చించారు.విద్యా బోధనపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. బడిబాటలో ఎంతమంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించారని అడిగి తెలుసుకున్నారు.పాఠశాల నిధుల వినియోగంలో ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా చైతన్యకుమార్ మాట్లాడుతూ..పాఠశాలలో విద్యా ప్రమాణాలు..మౌలిక వసతులు..మరియు ప్రభుత్వ పథకాల అమలుపై సోషల్ ఆడిట్ యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు.పారదర్శకతను పెంపొందించడం..నిధుల వినియోగంలో స్ప ష్టత..మరియు విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను మెరుగుపరచడం ఈ ఆడిట్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.పాఠశాలలకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు..మరియు వనరులు..ఎలాంటి దుర్వినియో గం కాకుండా సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు వరకు ఈ తనిఖీ లు జరుగుతాయని ఆయన తెలిపారు.అనంతరం పాఠశాలలో తరగతి గదుల్లో చదువుకుంటున్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు.పాఠశాలలో మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా..లేదా అని విద్యార్థులను ఆయన అడిగి తెలుసుకున్నారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య..పాఠ్యపుస్తకాలు..యూనిఫామ్..తదితర సక్రంగా అందు తున్నయో లేదో అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే..వాటిని అధికారులు దృష్టికి ఎలా తీసుకురావాలో విద్యార్థులకు ఆయన మార్గదర్శకం చేయడం జరిగింది. అదే విధంగా పాఠశాలలో త్రాగునీరు..వి ద్యుత్..తరగతి గదుల నిర్వహణ..మరియు మరుగుదొడ్ల పరిశుభ్రత వంటి అంశాలను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సిఆర్ పి భూక్యా లచ్చిరాం ప్రసాద్,పాఠశాల ఉపాధ్యాయులు చంద్రిక,నిర్మల,చైతన్య,సత్యవతి,లత,నాగమణి,సదా కోన్,నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

*కారేపల్లి జులై 30 ప్రభాతవార్త*

సింగరేణి కారేపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన కర్నాటి శ్రీనివాసరావు మంగళవారం పదవీ విరమణ చేశారు. పదవి విరమణ చేసిన శ్రీనివాసరావు, సతీమణి వసంత దంపతులను పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి జయరాజు పలు ఉపాధ్యాయ సంఘాల యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని కొనియాడారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన శ్రీనివాసరావు పాఠశాల అభ్యున్నతి కోసం విశేష కృషి చేశారని అన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణతలో ఆయన చూపిన శ్రద్ధ మరువలేనిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు దంపతులను ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ సెంటర్ ఉపాధ్యాయులు, తరగతులు భారీగా విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు.



# విబిజిరామ్ జి బిల్లును రద్దు చేయాలి

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

## పంచాయతీ కార్యాలయాల నిరసన విజయవంతం చేయాలి

*కారేపల్లి జూన్ 30 ప్రభాతవార్త*

పి వి జి రామ్ జి బిల్లు రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీ ణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తాళ్లపల్లి కృష్ణ కొండబోయిన నాగేశ్వరరావు లు డిమాండ్ చేశారు. మంగళవారం కేశగాని ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2004లో యూపీఏ కేంద్ర ప్రభుత్వం వామపక్షాలు సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ



గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సవరిస్తూ ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం పేదల నుండి ఉపాధి దూరం చేయుటకు విభిజి రాంజీ బిల్లును తీసుకోచ్చిందని ఆరోపించారు. జులై 1 నుండి అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు . కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధులు భరాయించడం అనడం 125 రోజుల పని దినాలు కల్పిస్తున్న బడ్జెట్లో మూడున్నర లక్షల కోట్లు కేటాయించాలి కానీ కేవలం ఈ సంవత్సరం బడ్జెట్లో 90 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని అన్నారు. రెండు పూటల ఫోటో విధానం తదితర అంశాలతో తీసుకువచ్చిన ఈ కొత్త బిల్లు పేదలను ఉపాధి పనికి దూరం చేయడమే ఆవేదన వ్యక్తం చేశారు .కొత్తగా తీసుకొచ్చిన విబిజిరామ్ జి పథకాన్ని రద్దు చేసి ఉపాధి హామీ గ్యారంటీ చట్టాన్ని కొనసాగించాలని ప్రజలు కోరు కుంటున్నట్లు తెలిపారు. కొలతలతో సంబంధం లేకుండా రెండు వందల రోజుల పని దినాలు కల్పించి రోజు కూలి రూ 600 చెల్లించాలని కేంద్ర బీజేపీ విధానాన్ని నిరసిస్తూ ఈనెల1 తేదీన రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు వినతి పత్రాలు సమర్పించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాలు సంఘం నాయకులు యనమనగండ్ల రవి. ఆమంచి అంజయ్య. కిన్నెర రామచంద్రయ్య. చింతపల్లి ప్రసాద్. బలమల్ల యోహాన్. ఇటుకల లెనిన్. తూము సుధాకర్, బాణాల శ్రీనివాసరావు,చల్ల మల్లమ్మ, గుమ్మ నరసింహారావు, పాసిని నాగేశ్వరరావు, రామచంద్రయ్య, షేక్ సైదులు, దాసరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థినిలకు బ్లాంకెట్స్ టెడ్స్ పంపిణీ

*కారేపల్లి జూన్ 30 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి లో గకస్తూరా గాంధీ బాలికా విద్యాలయం జూని యర్ కళాశాలలో ఆరవ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర విద్యార్థినులకు బ్లాంకెట్స్, టెడ్స్ కార్పెట్లు ను సింగరేణి గ్రామ సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ అందజేశారు. కస్తూరిబా విద్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ 10 ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు పోటీ తత్వం అలవర్చుకోవాలన్నారు. నేడు ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు పాఠశాలల్లో కల్పిస్తుందన్నారు. తమ భవిష్యత్తుకు ఇంటర్ పునాది లాంటిదని ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు స్పెషల్ ఆఫీసర ఝాన్సి సౌజన్య, ఉపాధ్యాయులు ఎండి సమేనా కోసర్, వసంత, కవిత, విజయ మమత, ఎం స్వాతి తదితరులు పాల్గొన్నారు



## న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటాం...

**- 2వ రోజు ఏరియా, కార్పొరేట్ ఏరియాలో రిలే నిరాహార దీక్షలు**

**- సంఘీభావం తెలిపిన టీబీజీకేఎస్ కాపు కృష్ణ, ఎమ్మెల్సీ రాకేష్ రెడ్డి**



**కొత్తగూడెం టౌన్, జూన్ 30 ప్రభాతవార్త:** కాంగ్రెస్ దుష్ట పాలన, అవినీతి చర్యలను మానుకోవాలని అధికారులు అడుగుతున్న న్యాయమైన కోరికలు తీర్చాలని పిఆర్పీ ని వెంటనే ఇవ్వాలని, పే అప్గ్రదేషన్ చేయాలనీ, సింగరేణి జెన్కో నుండి రావాల్సిన షుమారు 56 వేల కోట్లు ఉంటేనే చెల్లించాలని సింగరేణి కాపాడాలని టీబీజీకేఎస్, టిఆర్ఎస్ నాయకులు అన్నారు. డివిజన్ ఉపాధ్యక్షులు గడప రాజయ్య తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష శిబిరాలను సందర్శించి, సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాపు కృష్ణ, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ హయాంలో అధికారులకు ఇచ్చిన ప్రయోజనాలు, కాంగ్రెస్ హయాంలో అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, అధ్యాపకులు, మహిళలు, విద్యార్థులు, అసంఘటిత కార్మికుల తో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసగించింది. సింగరేణిలో మొదటిసారి అధికారులు ర్యాలీలు చేయడం నిరాహార దీక్ష చేయడం ఇదే మొదటి సారి అని ఇప్పటివరకు ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులు ఎప్పుడూ చూడలేదని అన్నారు. అధికారులు కార్మికులు మంచిగుంటేనే సింగరేణి సంస్థ మనుగడ ఉంటుందని వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ యొక్క సంఘీభావ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి వాసికార్ల కిరణ్ కుమార్, కేంద్ర కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్,రవి వర్మ,బ్రాంచ్ కార్యదర్శి శివ,పిట్ కార్యదర్శులు, వెంకటేష్,సూరజ్ మరియు మోయ సూర్యనారాయణ, జయపాల్ ,బ్రాంచ్ కార్యదర్శి విద్య సాగర్, రాజకుమార్, రంజిత్, గౌరీ, రాములు, వినయ్, ఖాజా ,హైమద్, గౌరీ,రాజయ్య,మరియు కార్పొరేట్ ఏరియా,కొత్తగూడెం ఏరియా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ అనంతరం సమాజ సేవ చేయాలి

**- డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**



**పాల్వంచ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులు తమ పదవి విరమణ అనంతరం సమాజసేవ చేయాలని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గృహ నిర్మాణ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన చుంచు రమేష్ బాబు పదవీ విరమణ సన్మాన మహోత్సవం సందర్భంగా కొత్వాల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల తో పాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు రమేష్ బాబు, కుమారి దంపతులను శాలువాతో సన్మానించారు. ఉద్యోగులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో పాటు సమాజసేవకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సవేరామ్, డివిజనల్ ఇంజనీర్ ఎస్.కే.సలీం, డేవిడ్, లాల్ సాబ్, రాము, రిటైర్డ్ ఉద్యోగులు, కొండం వెంకన్న గౌడ్, పాకాలపాటి రోశయ్య చౌదరి, జొన్నాడ కృష్ణ, శ్రీకాంత్, టి.వెంకటేశ్వర్లు, మున్సిపల్ మేనేజర్లు, లోగాని వెంకటసత్యనారాయణ, తంబాల ప్రసాద్, నాయకులు బూసి శ్రీను, వాలపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై బీజేపీ ఫిర్యాదు

**- అధిక ఫీజులు, అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలని డీఈఓకు వినతి**



**పాల్వంచ టౌన్ జూన్ 30 ప్రభాతవార్త:** పాల్వంచ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)కి సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేత పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు యూనిఫాంలు, పుస్తకాలు, బ్యాగులు, షూస్, సాక్స్ తదితర వస్తువులను పాఠశాలలు సూచించిన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపించారు. నర్సరీ విద్యార్థులకే అవసరానికి మించిన పుస్తకాలు, నోట్‌బుక్స్ పేరుతో రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నారని విమర్శించారు. అనేక పాఠశాలల్లో ఆటస్థలం, పార్కింగ్, తాగునీరు, అగ్నిమాపక భద్రత, భవన భద్రత వంటి కనీస మౌలిక వసతులు కూడా లేవని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా కేటాయించిన స్థలాల్లో కొన్ని మైనారిటీ విద్యాసంస్థలు వాణిజ్య భవనాలు నిర్మించి అద్దెలకు ఇస్తున్నాయనే ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే గుర్తింపును కూడా రద్దు చేయాలని డీఈఓను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దున్నపోతుల రాజు, భూక్యా మోహన్, మాలోత్ ప్రశాంత్, భట్టు అశోక్, గోళ్ల శ్రీమన్ నారాయణ, కనకాల క్రాంతి, సంకినేని రుద్ర, అజ్మీరా హాథిరామ్, కొత్తపల్లి విజయ్, బియ్యని విజయ్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

**- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల**



**పాల్వంచ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రైతు భరోసా పథకం కింద మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా 9 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలోని రైతు వేదికలో జరిగిన రైతు భరోసా లైవ్ టెలికాస్ట్ లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ... 9,000 కోట్ల రూపాయలు తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయలు బోనస్, 5 లక్షల రైతు బీమా, 24 గంటల విద్యుత్ సరఫరా పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు. రైతులకు ఎంతో మేలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరూ సహకారం అందించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పి. శంభోశంకర్, ఏ.ఈ.ఓ.లు వై.సత్యం, పవన్, విశాల, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండ వెంకన్న గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గంగిరెడ్డి భువన సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు పంచాయతీల ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 30 ప్రభాతవార్త:** మండలంలోని లోతువాగు, ప్రశాంతి నగర్‌లో రెండు గ్రామ పంచాయతీల పాలక మండళ్ల ఆధ్వర్యంలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో హైదరాబాద్ నుంచి వచ్చిన హోమియోపతి వైద్యుల బృందం ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లోతువాగు సర్పంచ్ ఈసం కళ్యాణి, ప్రశాంతి నగర్ సర్పంచ్ అజ్మీర లైలా ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే రెండు పంచాయతీల పాలక మండలి సభ్యులు కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. నిపుణులైన హోమియోపతి వైద్యుల ద్వారా ఉచితంగా వైద్య సేవలు, మందులు అందించడంపై ప్రజలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరం విజయవంతంగా ముగియడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

## రైతు భరోసా సంబరాలు



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30:** మణుగూరు మండలం గుట్ట మల్లారం రైతు వేదికలో మంగళవారం రైతు భరోసా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వర్షాకాల సాగు పెట్టుబడి సకాలంలో అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను విడుదల చేయడం హర్షణీయమన్నారు. అర్హులైన ప్రతి రైతుకూ ఈ పథకం అందేలా అధికారులు శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన డీవైజీఎం మధుకర్‌కు ఘన సన్మానం

**రుద్రంపూర్, జూన్ 30 ప్రభాతవార్త:** సింగరేణిలో ఓపెన్‌కాస్ట్ విభాగంలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా సేవలందించి పదవీ విరమణ పొందిన మధుకర్‌ను ఎస్ పీసీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఆయన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ మాట్లాడుతూ... మధుకర్ క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావానికి ప్రతిరూపమని అన్నారు. ఆయన అందించిన సేవలు సింగరేణి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఉద్యోగానికి పదవీ విరమణ ఉన్నప్పటికీ సేవాభావానికి విరమణ ఉండదని పేర్కొన్నారు. మధుకర్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్ కామరాజు, ఐఎన్‌టీయూసీ ఫిట్ కార్యదర్శి మోహన్ రెడ్డి, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి జె. రాంబాబు, షిఫ్ట్ జమేదార్ చంద్రశేఖర్, హనోక్ రాజు, జనార్దన్, సుధాకర్, మల్లికార్జున్, సురేష్, అశోక్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్ ఈశ్వర్, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, వి.కె.7 ఓసీ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.



## 34 ఏళ్ల సేవలకు ముగింపు..

**- సింగరేణి ఉద్యోగి పల్లప్రోలు ప్రసాద్‌కు ఘన వీడ్కోలు**

**- ఏరియా వర్క్‌షాప్‌లో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం**

**రుద్రంపూర్, జూన్ 30 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో ఫిట్టర్‌గా 34 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి మంగళవారం పదవీ విరమణ పొందిన పల్లప్రోలు ప్రసాద్‌కు అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. వర్క్‌షాప్ హెచ్‌వోడి జే. క్రిస్టఫర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, ఇంజినీర్లు బి. శంకర్, టి. అనిల్, ఏ. ఉపేందర్ బాబు, ఐఎన్‌టీయూసీ ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాషా, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మధుకృష్ణ మాట్లాడుతూ... పల్లప్రోలు ప్రసాద్ 34 సంవత్సరాల పాటు వృత్తినే దైవంగా భావించి క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించారని ప్రశంసించారు. ముఖ్యంగా పంపు



సెక్షన్‌లో పంపుల మరమ్మతుల్లో ఆయనకు ఉన్న నైపుణ్యం, సహోద్యోగులతో స్నేహపూర్వకంగా మెలిగే స్వభావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. రిటైర్మెంట్ అనంతరం పల్లప్రోలు ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, జూనియర్ అసిస్టెంట్లు, వర్క్‌షాప్ ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, ఆల్ ట్రేడ్ ఫ్రెండ్స్, డీఎల్‌ఆర్ కార్మికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని పల్లప్రోలు ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు.

- ఉద్యోగ విరమణ పొందిన వారు..

రీ. సుబ్బారావు ళీ।
డిబీ. వి. లక్ష్మణ్ రావు(ళిళీ।)
జి.వి. సుబ్బారావు (తిళిళీ।)
కె. కృష్ణయ్య తిళిళీ।
బి. కృష్ణ రావుతిళిళీ।
వి. రామ్ ప్రకాష్ రావు తిళిళీ।



కె. శ్రీనివాసా చారి తిళీ।
సిహెచ్.వెంకటేశ్వరరావుతిళీ।
ళీరీ.అబ్దుల్ హమీద్‌తిళీ।
లీజు.సత్యనారాయణ బీది
వి.వెంకటేశ్వర్లు బీది
కె. శ్రీనివాసరావు బీది
ళీరీ. లాల్ సాహెబ్ బీది
కె. బుల్లయ్య బీది

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సిఐ సర్వయ్య, ఆర్ఐలు కామరాజు, నాగుల్ మీరా, అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన ఏ ఏఎం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ సలిత పర్యటన

**మణుగూరు, ప్రభాతవార్త జూన్ 30:**

మణుగూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పగిడేరు, రాజుపేట, శివలింగాపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను (ఏఏఎం) జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. సలిత గారు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ఎంఎల్ హెచ్ పీ ల ల పనితీరు, ఆరోగ్య సేవల అమలు, రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా లభించే 12 రకాల సమగ్ర ఆరోగ్య సేవలను ప్రజలకు సమర్ధవంతంగా అందిస్తూ, వాటిపై అవగాహన కల్పించాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో 05 సంవత్సరాల పిల్లలందరికీ చుక్కలు అందేలా చూడాలని ఆదేశించారు. అనంతరం మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో



సమావేశమయ్యారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఖ్రైడే డ్రై డేఖిను విజయవంతం చేయాలని, వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ డి. పరంగిణి, హెల్త్ అసిస్టెంట్‌లు రామ్ ప్రసాద్, కృష్ణ, భారతి, ప్రసన్న తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సమస్యలు పరిష్కరించాలి...

**- సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు డిమాండ్**

**పెనుబల్లి, జూన్ 30, ప్రభాతవార్త:**

భవన నిర్మాణ కార్మిక సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు సిఐటియు పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి స్థానిక ఎమ్మార్వో వీరభద్ర నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వెల్ఫేర్ బోర్డు దరఖాస్తులను తక్షణమే పరిష్కారం చేయాలని, ఇల్లు లేని నిరుపేదలైన భవన నిర్మాణ కార్మికులకు ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, 55 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 6000 పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని, గత శాసనసభ




సమావేశాల్లో నిర్ణయించిన ప్రకారం భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గాయం తిరపతి రావు, రైతు సంఘం మండలాధ్యక్షుడు చిట్టి మొదల కృష్ణయ్య, సిఐటియు మండల కన్వీనర్ గుడిమెట్ల బాబు, చీపి.వెంకటేశ్వరరావు, చందు, జి.వెంకటేశ్వరావు, చెన్నారావు, గోపి, శీను, తడికమళ్ల చిరంజీవి,కంటే సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పీవీ కాలనీలో పశువుల సంచారాన్ని నివారించాలి

**- టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు వి. ప్రభాకర్ రావు**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలో పశువుల సంచారాన్ని తక్షణమే నివారించాలని కోరుతూ టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకుడు వి. ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు వినతిపత్రం అందజేసినట్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వి. ప్రభాకర్ రావు మాట్లాడుతూ..పీవీ కాలనీలో పశువుల దాడి కారణంగా ఇటీవల చింతల ఎల్లమ్మ అనే మహిళ మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సంత రోజున పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందని, సింగరేణి యాజమాన్యం, కూనవరం పంచాయతీ, పోలీసులతో సమన్వయం చేసుకుని పశువుల సంచారానికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. యజమానులకు నోటీసులు ఇచ్చినా మారకపోతే పశువులను గోశాలకు తరలించాలన్నారు. చర్యలు తీసుకోకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇందూరి శంకర్, మోహన్ రావు, శ్రీనివాసరావు, ప్రసాదరావు, మహబూబ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి

**కల్లూరు, జూన్ 30, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ లో కిష్టం శెట్టి



సుబ్బారావు, ఝాన్సీ లక్ష్మి ్మ కుమార్తె వధువు చి.శిరీష వరుడు చి. దుర్గారావు వివాహ వేడుక కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ మొహన్ నాయక్, వైస్ చైర్మన్ కోటేశ్వరి, కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు, కల్లూరు పట్టణ అధ్యక్షులు ఉస్మాన్, కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, కల్లూరు మండలం, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు..

## సింగరేణి ఉద్యోగిని సన్మానించిన ఏఐటీయూసీ...

**సత్తుపల్లి జూన్ 30 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జెవిఆర్‌ఓసి లో హెడ్ ఓవర్ మాన్ గా విధులు నిర్వహిస్తూ మంగళవారం పదవి విరమణ చేస్తున్న నాగేశ్వరరావును,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. జె వి ఆర్ ఓ సి నందు పదవీ విరమణ పొందిన ఉద్యోగి జి నాగేశ్వరావు హెడ్ ఓవర్ మెన్ దంపతులను జేవిఆర్‌ఓసి ఏఐటియుసి పిట్ కార్యదర్శి ఉపేంద్ర చారి ఆధ్వర్యంలో శాలువా పూలమాలలు వేసే ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సన్మాన సభకు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శిపి సూర్యప్రకాష్, నాయకులుబాలసుబ్రహ్మణ్యం, బరోత్ శ్రీనివాస్, కంచ శ్రీనివాస్, కూన వెంకటేశ్వర్లు, నరేందర్, రాంబాబు, వీరభద్రు ,అశోక్ బన్ను, సుధాకర్ ,క్రాంతి, తిరుపతి, షమంత్ ,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

